

నేటి దినపత్రిక సూర్య


www.suryaa.com

చిత్తూరు తిరుపతి

మంగళవారం 9 సెప్టెంబర్ 2025

పేజీలు 12









పిజిఆర్ఎస్ వినతుల పరిష్కారంలో

# నిర్లక్ష్యం వద్దు..

– జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన వినుతల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.ఆర్.యస్ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన 343 అర్జీలను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్ వారితో పాటు జాయింట్ కలెక్టర్ జి. విద్యాదరి ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ కె.మోహన్ కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ కుసుమ కుమారి,

మిగతా 5లో..

# ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు

చిత్తూరు జిల్లా అడిషనల్ ఎస్పీ రాజశేఖర్ రాజు

**చిత్తూరు (క్రైమ్), మేజర్‌న్యూస్:** స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో 37 ఫిర్యాదులు స్వీకరించినట్లు చిత్తూరు జిల్లా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ మరియు అడ్మిన్ ఇంచార్జ్ రాజశేఖర్ రాజు అన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నేరుగా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్, ఇంచార్జ్ అడ్మిన్ రాజశేఖర్ రాజును సబ్ – డివిజన్ డిఎస్పీ సాయినాథ్ లను కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ. ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా



అడిషనల్ ఎస్పీ ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పని చేయాలన్నారు. ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే మా లక్ష్యం అని అడిషనల్ ఎస్పీ అన్నారు. ఈ ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.

# టీటీడీ నూతన ఈ.ఓ అనిల్‌కుమార్ సింఘాల్

**తిరుమల, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన ఐఏఎస్ అధికారుల బదిలీల్లో భాగంగా తిరుమలకు నూతన ఈఓగా ఐఏఎస్ అధికారి అనిల్ కుమార్ సింఘాల్‌ను నియమించినట్లు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది.





ప్రజా సమస్యల పరిష్కార వేదికకు

# 238 అర్జీలు

గడువులోపు అర్జీలకు పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపి మానవతా దృక్పదంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయమునకు మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు

మిగతా 5లో..

# చిత్తూరులో యూరియా పంపిణీ..



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నియోజకవర్గానికి చెందిన రైతులందరికీ వివిధ రైతు సేవా కేంద్రాల వద్ద యూరియా పంపిణీ జరుగుతున్నదని మండల వ్యవసాయ అధికారులు ప్రకటించారు. ప్రతి రైతుకు సరిపడినంత యూరియా అందుబాటులో ఉందని, అందువల్ల యూరియా కొరత ఉందనే వదంతులను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.రైతులు ఆయా పంపిణీ కేంద్రాల వద్దకు వెళ్లి తమ అవసరాలకు సరిపడే యూరియాను తీసుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా చిత్తూరు సబ్ డివిజన్ ఎస్‌డిపిఓటి. సాయినాథ్ మాట్లాడు తూ..., “యూరియా కొరత లేదని అధికారులు స్పష్టంగా తెలియ జేస్తున్నారు. కావున రైతులను అనవసరంగా ఆందోళనకు గురి చేయకుండా, వదంతులు వ్యాప్తి చేయరాదని అందరికీ సూచిస్తున్నాం” అని పేర్కొన్నారు.ఇక రేపు ఉదయం చిత్తూరు ఆర్డీవో కార్యాలయం వద్ద యూరియా కొరతపై ర్యాలీ నిర్వహించేందుకు పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు అనుమతి కోరారని, అయితే పోలీసుల తరఫున ర్యాలీలకు అనుమతి ఇవ్వలేదని ఎస్ డి పి ఓ సాయినాథ్ స్పష్టం చేశారు. కేవలం 10 మంది నాయకులతో కలిసి ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి రేప్రేసెంటేషన్ ఇవ్వవచ్చని, ఆపైన పెద్ద ఎత్తున ర్యాలీలకు ఎలాంటి అనుమతి లభించదని ఆయన తెలిపారు.



## శ్రీ కొండమల్లీశ్వరస్వామికి అభిషేక పూజలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి పాలాభిషేక పూజలు చేశారు. సోమవారం శ్రీ కొండమల్లీ శ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వాహులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.

## లా సెట్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జరిగిన ఏపీ లాసెట్, పీజీఎల్‌సెట్ 2025 లా కోర్సులకు సంబంధించి అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైనట్లు ఏపీ లాసెట్ కన్వీనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశాలకు సంబంధించి లాసెట్ కౌన్సిలింగ్ నోటిఫికేషన్ ఆదివారం విడుదలైందని, ఈనెల 11వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియకు తుది గడువుగా నిర్ణయించడం జరిగిందని తెలియజేశారు. సిఏపి, ఎన్సిసి, స్పోర్ట్స్, స్కౌట్స్ అండ్ గైడ్స్ దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 12వ తేదీన గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం స్వయంగా హాజరు కావాలని తెలిపారు. అభ్యర్థులు మరింత సమాచారం కోసం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

## పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిను కలిసిన జ్ఞాన జగదీష్



**చిత్తూరు(అర్బన్), మేజర్‌న్యూస్:** రాజంపేట ఎంపీ, పార్లమెంటు ఆర్థిక వ్యవహారాల కమిటీ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ను సోమవారం హైదరాబాద్‌లోని వారి కార్యాలయంలో జ్ఞాన జగదీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జ్ఞాన జగదీష్ ఎంపీతో స్నేహపూర్వకంగా మాట్లాడి, ఆయన చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలకు అభినందనలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో తన పూర్తి సహకారం అందిస్తానని ఎంపీ మిథున్ రెడ్డి భరోసా ఇచ్చారు. అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలపై చర్చ జరిగింది. ఎంపీతో భేటీ కావడం గౌరవంగా భావిస్తున్నానని జ్ఞాన జగదీష్ తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న బాణసంచా సీజ్

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** అక్రమంగా బాణా సంచాలను తరలిస్తున్న ఓ ఈచర్ వాహనాన్ని పోలీసులు పట్టుకుని సీజ్ చేసిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై వెంకట నరసింహ సమాచారం మేరకు వివరాల్లో ఉన్నాయి. తమకు వచ్చిన రహస్య సమాచార మేరకు వాహనాల తనిఖీలో భాగంగా పెనుమూరు వైపుకు వస్తున్న ఏపీ 39 టి ఎస్1738 నెంబర్ గల ఈచర్ వాహనాన్ని తనిఖీ చేయడం జరిగింది. అయితే ఈ వాహనంలో భారీ ఎత్తున బాణా సంచాలను తరలిస్తున్నట్లు తెలిసింది. వీటికి ఎలాంటి అనుమతులు లేవని తెలిసింది. తరలిస్తున్న వ్యక్తి పీలేరుకు చెందిన అమర్నాథ్ రెడ్డి కుమారుడు నవ్య కాంత్ అని ఈ మేరకు వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.



# సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వాడకంపై నిషేధం అమలు

**- పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వ నిబద్ధత -మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు**



**కుప్పం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పర్యావరణాన్ని రక్షించే లక్ష్యంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర సచివాలయంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని ఆగస్టు 15, 2025 నుండి నిషేధించిందని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.ఈ నిషేధంలో ప్లాస్టిక్ కప్పులు, బాటిళ్లు, ప్లేట్లు వంటి వస్తువులు ఉన్నాయి.రాష్ట్రవ్యాప్తంగా జూన్ 5, 2026 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా మారాలని ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అందులో భాగంగా కుప్పం పట్టణము నందు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్లాస్టిక్ బాటిళ్లు, కప్పులు, ప్లేట్లు, స్పూన్లు, స్ట్రాలు, క్యారీ బ్యాగులు వంటివి వాడకము ను నిషేధించడమైనది అని తెలిపారు.కావున కుప్పం పట్టణము నందు ప్రజలు, వ్యాపారులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్లాస్టిక్ నిషేధించి పట్టణాభివృద్ధికి సహకరించవలసినదిగా కోరడమైనది.

# కాలువ మరమ్మత్తులకు తహసిల్దార్‌కు వినతి



**తొట్టంబేడు, మేజర్ న్యూస్ :** తొట్టంబేడు మండలం ఈదులగుంట ఎల్.ఐ.సి. కాలనీ గుండా వెళ్తున్న ఈదుల గుంట కాలువలోని పూడిక చెట్లను తీసి కాలువను శుభ్రపరచాలని సోమవారం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ షేక్ కరీముల్లా తొట్టంబేడు తహసిల్దార్ భారతికి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ఈదులగుంట చెరువు నిండి కాలువ నుంచి ఎల్ఐసి కాలనీ పైగా నీరు ప్రవహిస్తాయని తాహసిల్దార్ కి వివరించారు .కాబట్టి రెవెన్యూ వారు వర్షాలు మొదలవ్వకముందే కాలువను శుభ్రపరిచి చెత్తా చెదారాలను తొలగించి కాలువ నీటితో ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ చిరంజీవి మాట్లాడుతూ కాలువ కొన్నిచోట్ల ఆక్రమణకు గురైందని అటువంటి ఆక్రమణలను తొలగించాలని అదేవిధంగా కాలువలో చెట్లు చెత్తాచెదారాలు ఉండడం వలన క్రిమి కీటకాలు అధికంగా చేరే అవకాశం ఉందని దోమలుకూడ అధిక సంఖ్యలో ఉత్పత్తి అయ్యే ఎక్కువ అవకాశాలు ఉన్నాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిజాముద్దీన్, ఈదులగుంట పఠాన్ కరీముల్లా, పాలూరి వెంకట ముని, షేక్ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జనసేన పార్టీ నేత దుమ్ము రాయల్ జన్మదిన వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు తోట గణేష్ ఆధ్వర్యంలో బలిజసేన అధ్యక్షులు కుప్పాల వెంకటేష్, దుమ్ము రాయల్ జన్మదినం సందర్భంగా శ్రీకాళహస్తి మండలం తొండమనాడులో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు స్పీకర్ మైక్ సెట్ తో పాటుగా స్టీల్ గ్లాస్ లను వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరిస్తూ భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి దోహదపడతామని హామీ ఇచ్చారు. విద్యార్థిని విద్యార్థులకు జ్యూస్, పండ్లు పంపిని చేశారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ యాదవ్, అశోక్ బి ఎస్ ఎస్ నాయకులు రమణ, మురళి, దుర్గాప్రసాద్, వీర మహిళ యమిని కృష్ణ, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీ యూరియా పంపిణీ

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మండల పరిధిలోని నడుమూరు పంచాయతీ సచివాలయంలో రైతులకు సబ్సిడీ యూరియా పంపిణి కార్యక్రమాన్ని టీడీపీ నేతలు నిర్వహించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళిక బద్ధంగా యూరియా పంపిణీ చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.కుప్పంలో రైతులకు ఎక్కడా యూరియా కొరత రాకుండా అందిస్తున్న ఎన్డీఏ ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జెకె సంతోష్, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, రెస్కో డైరెక్టర్ జెఎం సి మురళి, చెక్కునత్తం మణి, మాజీ ఎంపీటీసీ నాగ రాజు, పళని, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# సంపూర్ణ అక్షరాశ్యతతోనే అన్ని రంగాలలో రాష్ట్ర ప్రగతి సాధ్యం



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** సంపూర్ణ అక్షరాస్యత తోనే రాష్ట్రం అన్ని రంగాలలో ప్రగతిని సాధిస్తుందని వయోజన విద్యాశాఖ ఉపసంచాలకులు మహమ్మద్ ఆజాద్ అన్నారు. సోమవారం 59వ అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం పురస్కరించుకొని స్థానిక కన్నన్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వయోజన విద్య డి డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ అక్షరాస్యులు కావాల్సిన ఆవశ్యకత ఉందని, నిరక్షరాస్యతను రూపుమాపేందుకు ప్రభుత్వం ఇప్పటికే అనేక పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రస్తుతం ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా జిల్లాలోని 76, 410 మంది నిరక్షరాస్యులను గుర్తించి వారిని అక్షరాస్యులుగా మార్చేందుకు కార్యక్రమం ప్రారంభమైందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ, మెప్మా మరియు డ్వామా శాఖల సమన్వయంతో అక్షరాస్యత కార్యక్రమాలు ప్రారంభం చేస్తున్నామని తెలిపారు. నిరక్షరాస్యులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అక్షరాస్యులుగా మారాలన్నారు. ప్రతి విద్యార్థి కూడా వారి కుటుంబంలో నిరక్షరాసులుగా ఉన్నవారికి చదువు చెప్పాలన్నారు. ప్రతి అక్షరాస్యత కేంద్రంలో ఒక వాలంటీర్ కు పది మంది నిరక్షరాస్యులను కేటాయించడం జరిగిందన్నారు. ఈ వాలంటీర్ల సహకారంతో నిరక్షరాస్యులు అక్షరాస్యులు కావాలన్నారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు వయోజన విద్య ఆవశ్యకత అనే అంశంపై వక్తృత్వ, వ్యాసరచన మరియు చిత్రలేఖన పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వయోజన విద్యాశాఖకు విశేష సేవలు అందిస్తున్న విశ్రాంత వయోజన విద్యాశాఖ ఉద్యోగి త్యాగరాజులు నాయుడుని ముఖ్య అతిథుల చేతుల మీదుగా సన్మానించారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థుల చేత ర్యాలీని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వయోజన విద్యాశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 16 మందికి పోస్టల్ ఇన్సూరెన్స్ పత్రాల పంపిణీ



వాకాడు, మేజర్‌న్యూస్: మండలంలోని బాలిరెడ్డి పాళెం గ్రామంలో శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్థికంగా వెనుకబడిన 16 మందికి కొడవలూరు రాధాకృష్ణారెడ్డి స్మృత్యర్థం వారి కుటుంబ సభ్యులు వాకాడు సాయి కృష్ణ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు పుట్టం వెంకటేశ్వర్లు రెడ్డి అనూరాధ దంపతులచే 14వేల రూపాయల విలువచేసే పోస్టల్ ఇన్సూరెన్స్ పత్రములను శ్రీ పట్టాభిరామాలయం ఆలయ ధర్మకర్త,వాకాడు సొసైటీ మాజీ చైర్మన్ కొడవలూరు దామోదరరెడ్డి,దాతల చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా కొడవలూరు దామోదరరెడ్డి మాట్లాడుతూ ఆర్థికంగా వెనకబడిన కుటుంబాలకు ఒక సంవత్సరం లోపు ఏదైనా ప్రమాదం జరిగితే వారి కుటుంబానికి 15 లక్షల రూపాయలు భరోసానిచ్చే ఇటువంటి ఇన్సూరెన్స్ ను చేయించి వాటి పత్రాలను అందజేయడం చాలా సంతోషమని ఈ సందర్భంగా దాతలకు అభినందనలు తెలియజేశారు.షిరిడీ సాయి అక్షయ సేవా సమితి అధ్యక్షులు అల్లం రమణయ్య,విశ్రాంత ఉపాధ్యాయులు ఆవుల సుబ్బయ్యలు ఇటువంటి సత్కార్యాలతో జీవితాన్ని సాఫల్యం చేసుకుంటున్న దాతలకు అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు, నరేష్,హేమంత్ శర్మ, శేషాద్రిశర్మ,సాయిబాబు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## చెరువు ఆక్రమణపై ఫిర్యాదు



చిట్టమూరు మేజర్‌న్యూస్: మండలంలోని నార్పువ రత్తూరు చెరువు కబ్జాకు గురైందని రైతుల పక్షాన స్థానిక మాజీ సర్పంచ్ కోటి సుబ్రహ్మణ్యం తహశీల్దార్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. సమస్య వెంటనే పరిష్కరించాలని కోరారు.ఆయకట్టు రైతన్నకిి ఆయువుపట్టైన చెరువు ఆక్రమణకు గురైందని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశామని,సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో తహశీల్దార్ కు ఫిర్యాదు చేసి చెరువును కాపాడాలని కోరినట్లు విలేకరులకు తెలిపారు.



**తహశీల్దార్‌ను కలిసిన అబ్దుల్ రెహమాన్ :** చిట్టమూరు తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన ఎం నరేష్ ను కోగిలికి చెందిన ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ అబ్దుల్ రెహమాన్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.తన తండ్రి షేక్ మస్తాన్ సాహెబ్ సుదీర్ఘ కాలం వీఆర్ఓ గా పనిచేయడంతోఁ రెవెన్యూ అధికారుల పట్ల గౌరవభావంతో నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ ఎం నరష్ ను మర్యాదపూర్వకంగా కలిసినట్లు మేజర్ న్యూస్ కు తెలిపారు.

## వైయస్సార్సీపి అన్నదాత పోరు పోస్టర్ ఆవిష్కరణ



కోట, మేజర్‌న్యూస్: నేడు 9వ తేదిన వైఎస్ఆర్సిపి పార్టీ తలపెట్టిన అన్నదాత పోరు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం కోట మండలం విద్యానగర్ లోని నేదురుమల్లి సుబ్బరామారెడ్డి కళాభవన్ లో కోట మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ లో రైతన్నలు యూరియా కోసం పడుతున్న పాట్లు యూరియా బ్లాక్ మార్కెట్ పై వైఎస్ఆర్సిపి పార్టీ పోరుబాట సాగిస్తుందని సెప్టెంబర్ 9వ తేదిన ఆర్డీవో కార్యాలయం శాంతి యుతంగా నిరసనలు తెలిపి తర్వాత అధికారులకు వినతి పత్రాలను సమర్పించాలని అధిష్టానం నిర్ణయించదన్నారు.ఈ కార్యక్రమానికి కోట మండల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా సంపత్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.సెప్టెంబర్ 9వ తేదీ ఉదయం 9 గంటలకు గూడూరులోని క్లాక్ టవర్ సెంటర్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు శాంతియుతంగా ర్యాలీ నిర్వహించి అనంతరం వినతి పత్రం సమర్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు వేమారెడ్డి షనీల్ రెడ్డి దేవా రెడ్డి నాగూర్ రెడ్డి, చెన్నూరు శ్రీహరి రెడ్డి,సర్వారెడ్డి భక్తవత్సలరెడ్డి, పెంచలయ్య సుబ్రహ్మణ్యం రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా పంపిణీ



వెదురుకుప్పం, మేజర్‌న్యూస్: వెదురుకుప్పం రైతు భరోసా కేంద్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ ఆదేశాల మేరకు మండల తహసీల్దారు బాబు, మండల వ్యవసాయ అధికారిని వనిత, వెదురుకుప్పం క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి రైతులకు యూరియాను పంపిణీ చేశారు. రైతులకు రైతు భరోసా కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉన్నట్లు వారు పేర్కొన్నారు. మండలంలోని నల్లవెంగనపల్లి, కొమర కుంట, మాంబేడు, బొమ్మైపల్లి, తిరుమలయ్య పల్లి, ఆళ్లమడుగు రైతు భరోసా కేంద్రాల్లో సోమవారం యూరియాను పంపిణీ చేసినట్లు వ్యవసాయ అధికారిని వనిత తెలిపారు. మండల తాసిల్దారు, వ్యవసాయ అధికారిని రైతు భరోసా కేంద్రాల యందు పర్యవేక్షణ చేయడం జరిగిందన్నారు.

## గిరిజనుల సమస్యలపై బిజెఎంఎస్ సమీక్ష



గూడూరు, మేజర్ న్యూస్: బీజేఎంఎస్ రాష్ట్ర కార్యాలయంలో గిరిజనుల సమస్యలు పై బీజేఎంఎస్ జాతీయ కార్యదర్శి మద్దిశెట్టి సామేలు ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ఆంధ్రప్రదేశ్ బీజేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు నాలి మధుసూదన్ యాదవ్, తెలంగాణ బీజేఎంఎస్ అధ్యక్షులు పలగాని శ్రీనివాసులు గౌడ్, ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి వరప్రసాద్ లు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా గిరిజనులు పొందవలసిన పథకాలను, వారి హక్కులను వివరించారు. క్షేత్ర స్థాయిలో బీజేఎంఎస్ కార్యకలాపాలు నిర్వహించడం జరుగుతుందని అని అన్నారు.

## సంకల్ప కార్యక్రమమును పగడ్బందీగా అమలు చేయాలి : తిరుపతి కలెక్టర్

తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్: మిషన్ శక్తి లో భాగంగా జిల్లాలో సంకల్ప కార్యక్రమంను పగడ్బందీగా అమలు అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మిషన్ శక్తి కార్యక్రమంలో భాగంగా సంకల్ప పై ఒకరోజు జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం ను ఐసిడిఎస్ పి డి వసంత బాయి, సిడిపిఓల తో కలిసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..మిషన్ శక్తి లో భాగంగా అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి జిల్లాలో సంకల్ప కార్యక్రమంను పగడ్బందీగా అమలు అయ్యేలా చూడాలని తెలిపారు. మహిళలు, ఆడపిల్లలపై సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై అవగాహన కల్పించడానికి మహిళలు బాలికలకు సాధికారత కల్పించేదుకు సంకల్ప్ కార్యక్రమంలో భాగంగా 10 రోజుల పాటు స్పెషల్ అవగాహన కార్యక్రమాలను సెప్టెంబర్ 2 నుండి 12 వరకు నిర్వహించడం జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమాలను కాలేజీలు వివిధ ప్రభుత్వ డిపార్ట్మెంట్ ల కార్యాలయాల యందు, ఎన్ జి ఓ లు, మహిళలు ఎక్కువగా పనిచేసే దగ్గర నిర్వహించడం జరుతోందని అన్నారు. మహిళలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ ప్రభుత్వ పథకాలను అని ప్రభుత్వ శాఖల సమన్వయంతో అందించేందుకు పని చేయాలి అని తెలిపారు. జిల్లా, మండల గ్రామ స్థాయిలో ఆరోగ్యం, విద్య, న్యాయ పోలీసు శాఖలతో సహ వివిధ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఐసి డి ఎస్ పిడి మాట్లాడుతూ కార్యక్రమం ద్వారా మహిళలు బాలికలకు సాధికారత కల్పించేదుకు పది కీలక అంశాలపై దృష్టి సారించి అందులో భాగంగా బేటీ బచావో బేటీ పఢావో, లింగ సున్నితత్వం, లైంగిక పునరుత్పత్తి ఆరోగ్యం, కార్యాలయంలో మహిళల భద్రత, చట్టపరమైన అవగాహన, విద్య శిక్షణ ద్వారా మహిళల సాధికారత, ఆరోగ్యం పోషకాహారం, చట్టం అవగాహన మహిళలు, వంటి వాటిపై అవగాహన కల్పించడం జరుగుతోందని అన్నారు. మహిళలు, బాలికలు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బాల కృష్ణ నాయక్ , జిల్లా మిషన్ కోఆర్డినేటర్ కృష్ణ మంజరి, నోడల్ ఆఫీసర్ వాసంతి, సీడీపీఓ సుధా రాణి, అంగన్వాడీ వర్కర్స్, వన్ స్టాప్ సెంటర్ స్టాఫ్ పాల్గొన్నారు.

## 15వ తేదీలోగా స్మార్ట్ కార్డులు పంపిణీ పూర్తి చేయాలి

చంద్రగిరి, మేజర్‌న్యూస్: చౌక దుకాణాల డీలర్లు , గ్రామ సచివాలయ సిబ్బంది సమన్వయంతో నూతన స్మర్ట్ రేషన్ కార్డులను ఈ నెల 15వ తేదీలోగా పంపిణీ చేయాలని తాహశిల్దార్ శివరామ సుబ్బయ్య అన్నరు.చంద్రగిరి పట్టణంలోని రేషన్ షాప్ డీలర్లతో, సిబ్బందితో తాహశిల్దార్ సోమవారం తన కార్యలయంలోసమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరి పట్టణంలోని రేషన్ దుకాణాలలో 70% మాత్రమే నూతన స్మర్ట్ రేషన్ కార్డులు పంపిణీ జరిగిందన్నరు.నూతన రేషన్ కార్డులు తీసుకోని వారు ఈనెల 15వ తేదీలోగా సచివాలయాల్లో తీసుకోవాలని ప్రజలను కోరారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న కుటుంబ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా చాలా ఉపయోగాలు ఉన్నాయని ప్రజలకు వివరించాలని చెప్పారు. పభుత్వం ముందు చూపుతో ఈ స్మార్ట్ కార్డులు పంపిణీ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకొని ముందుకు వెళుతుందని డీలర్లకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణం లోని రేషన్ షాప్ డీలర్లు,సచివాల సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

## పాల ఉత్పత్తికి అవగాహన సదస్సు



ఏర్పేడు, మేజర్‌న్యూస్ : రాష్ట్రీయ సేవ సమితి రాస్ లోని మహిళా భారతి కార్యక్రమం ద్వారా పాపా నాయుడుపేట శాఖ సేవ నిలయంలో, మహిళాభారతి, కృషి విజ్ఞాన కేంద్రం ఐ.సి.ఎ.ఆర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మరియు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆత్మ, చిత్తూరు వారి సౌజన్యంతో రైతు రుణమేళా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రాజెక్టు అధికారి సి బాలాజీ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ అభివృద్ధి ద్వారా రైతు అభ్యున్నతి సాధించాలన్న ఉద్దేశంతో రైతు రుణాలు పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినదనీ, తక్కువ వడ్డీతో సులభ పద్ధతుల ద్వారా రుణం పొందేలా రాస్ సంస్థ ఈ విధానాన్ని ఏర్పాటు చేసిన దని వివరించారు, రైతు రోజువారీగా ఆదాయాన్ని ఆదాయం పొందే మార్గాలైన వాణిజ్య పంటలు, ఎంట ర్ప్రైజెస్ ద్వారా పొందవచ్చునని వివరించారు. ఈ కార్యక్రమంలో 97 మంది రైతులకు 48 లక్షలు రుణాలను పంపిణీ చేయడం జరిగిందని, రైతులకు రుణాల కార్డు అందజేయడం అయింది. ఈ కార్యక్రమంలో రాస్ మహిళాభారతి క్షేత్ర పాలక అధికారి వేదాచలం, ఎం ఐ ఎస్ సి ముని పార్థసారథి అప్పుల విభాగం, మునీంద్ర, సహాయక సిబ్బంది కిరణ్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మమ్మ ఇంటికి కరెంటు కనెక్షన్



కుప్పం, మేజర్‌న్యూస్: కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని జగనన్న కాలనీలో నివసిస్తున్న లక్ష్మమ్మ గత రెండు సంవత్సరాలుగా ఇంటికి కరెంటు కనెక్షన్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం వెలుగులోకి వచ్చింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా కరెంటు కనెక్షన్‌కు చెల్లించవలసిన రుసుము చెల్లించలేక ఆమె చీకటిలో జీవించాల్సి వచ్చింది. ఈ విషయాన్ని స్థానిక టీడీపీ నాయకులు గమనించి, 11వ క్లస్టర్ ఇన్చార్జి కన్నన్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన, రెస్కో అధికారులతో మాట్లాడి, లక్ష్మమ్మ తరఫున కనెక్షన్ రుసుం చెల్లించారు. అనంతరం కొత్త విద్యుత్ మీటరును ఏర్పాటు చేసి, 9వ వార్డు బూత్ ఇన్చార్జి గని, విద్యుత్ శాఖ సిబ్బందితో కలిసి లక్ష్మమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా కన్నన్ మాట్లాడుతూ సామాన్య ప్రజల ఇబ్బందులను గుర్తించి, వారి సమస్యలను పరిష్కరించడం మనందరి బాధ్యత. లక్ష్మమ్మ ఇంటికి విద్యుత్ కనెక్షన్ కల్పించడం పట్ల సంతృప్తిగా ఉంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి సహాయాన్ని కొనసాగిస్తాం అని తెలిపారు. లక్ష్మమ్మ సహాయం చేసిన 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్‌కు, స్థానిక నాయకులకు, విద్యుత్ శాఖ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## అవార్డు గ్రహీతలకు అభినందనలు



తిరుపతిఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: రాష్ట్రస్థాయిలో ఉత్తమ అధ్యాపకులగా అవార్డులు అందుకున్న మహిళా వర్సిటీ అధ్యాపకులను విసి విఉమ, రిజిస్ట్రర్ ఎన్.రజిని అభినందించారు. ఇటీవల జరిగిన టీచర్స్ డే వేడుకలలో సీఎం చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా మహిళా వర్సిటీ ప్రొఫెసర్లు వై.ఎస్.శారద, ఎం.అరుణ పి. జ్యోత్స్న, పి.వెంకట కృష్ణ, బి.రమ్య కుబేర్ రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులతో సత్కరించారు. ఈ మేరకు సోమవారం అవార్డు గ్రహీతలను విసి, రిజిస్ట్రర్‌ను మర్యాదపూర్వ కలిశారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా యూనివర్సిటీకి అవార్డులు తీసుకురావడం అభినందనీయమని ప్రశంసించారు.

## వేణుగోపాల స్వామి హుండీ ఆదాయం లెక్కింపు



కార్వేటినగరం, మేజర్ న్యూస్ : కార్వేటినగరంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణు గోపాల స్వామి ఆలయం, ఆలత్తూర్లో వెలసిన ఆలత్తూరులో వెలసిన వరద వెంకటేశ్వర స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఆలయ అధికారులు సోమవారం నిర్వహించారు. రెండు ఆలయా లు సంబంధించి 106622.00 వచ్చినట్లు ఆలయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నుల పండువగా సుబ్రహ్మణేశ్వర రథోత్సవం



చిట్టమూరు మేజర్‌న్యూస్: మండలం లోని మల్లాంలో వళ్ళీ,దేవసేనా సమేత స్వయంభువు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రథోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహిం చారు. ఆలయ కమిటీ చైర్మన్ కామిరెడ్డి మునిశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రథాన్ని వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుంద రంగా శోభాయమానంగా తీర్చిదిద్దారు. వళ్ళీ, దేవసేనా సమేతుడై కొలువైన సుబ్ర హ్మణ్యేశ్వర స్వామి మల్లాం పురవీధుల్లో ఊరేగారు.హరోం హర, శరవ ణభవ నామాలతో మల్లాం పురవీధులు మార్మోగగా రథాన్ని లాగేందుకు భక్తులు పోటీపడ్డారు.పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు కొబ్బరికాయలు కొట్టి, ఉప్పు, మిరియాలు చల్లి మొక్కులు తీర్చుకున్నారు. పలువురు మజ్జిగ, పులి హోరా ప్యాకెట్లను భక్తులకు పంచిపెట్టారు. రథోత్స వానికి విచ్చేసిన భక్తులకు మధ్యాహ్నం అన్నదానం నిర్వహిం చారు. ఎటువంటి అవాంఛ నీయ సంఘ టనలు జరగకుండా స్థానిక ఎస్సై చిన్న బలరామయ్య ఆధ్వ ర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

**CHANGE OF NAME & DOB**

I, **BJYOTHI** (existing name of Spouse as per NOK POR/IAFF(P) 5) is legally wedded spouse Ex.Hav, No.**1378609y, B.VEMA REDDY,** presently residing at D.No.3-3/1, Chinthapenta Ramapuram Village, Thurupupalli Post, Penumuru(M), Chittoor Dist, AP-517 126 have changed my name from **BJYOTHI** (existing name of Spouse) to **NALLAPAREDDI JYOTHI** (Proposed/Adopted New Name of Spouse) and my Date of Birth is corrected from **11-12-1971** to **12-11-1966**

## తిరుమలలో ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో ఉన్న అన్ని ఔటర్ సైడ్ క్యూలైన్సులను, ఆక్టోపస్ సర్కిల్ నుండి 1 గేట్ వరకు క్యూలైన్స్ పరిశీలించారు. క్యూలైన్ సంబంధించి ఎక్స్‌టెన్షన్ విధానాన్ని



పరిశీలించారు. గరుడ సేవకు సంబంధించి గతంలో ఉన్న క్యూ లైన్స్ కంటే ఇప్పుడు క్యూలైన్స్ ఎక్స్‌టెన్షన్ చేయడం ద్వారా భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. అధికారులకు ప్రధానంగా భక్తులను ఔటర్‌రింగ్ రోడ్డు నుంచి క్యూలైన్స్‌లోకి తీసుకునే విధానంపైన చర్చించడం జరిగింది. గరుడ వాహనం ఎన్ని గంటలకు ప్రారంభం అవుతుంది.. భక్తుల్ని ప్రధానంగా ఏఏ గేట్ల ద్వారా అధికంగా వస్తారు. అనేదానిపై చర్చించడం జరిగింది. ఇదిలా ఉంటే తూర్పు వైపు గేటు నుండి దక్షిణమాడ వీధిలోకి భక్తులు తీసుకునే విధానంతోపాటు దక్షిణమాడ వీధిలో ఉన్నటువంటి భక్తుల్ని పడమటి మాడా వీధి లోనికి ఏ గేట్లు ద్వారా తీసుకోవాలని విధానం గురించి చర్చించడం జరిగింది. పడమటి మాడ వీధిలో నుంచి ఉత్తర మాడ వీధిలోకి భక్తులు ఏ ఏ గేట్లు ద్వారా ఏఏ క్యూ లైన్స్‌లోకి తీసుకునే దాని గురించి ప్రధానంగా చర్చించడం జరిగింది.బందోబస్తును గ్యాలరీస్ వద్ద ఏవిధంగా ఏర్పాటు చేసుకోవాలని ఏదైనా సమస్య వచ్చినప్పుడు వీలైనంత తొందరగా బందోబస్తు సిబ్బందిని మొబిలైజేషన్ చేసుకునే దాని గురించి చర్చించడం జరిగింది. దీంతో పాటు బాట గంగమ్మ దేవాలయం నుండి 1 వరకు అక్కడ కృష్ణ తేజ సర్కిల్ నుండి 1 గేటు వరకు సర్కిల్ నుండి తిరుమల నంబీ సర్కిల్ వరకు తిరుమలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగినది. ఈ తనిఖీల్లో తిరుమల డిఎస్పి విజయ శేఖర్, 1టౌన్ సీఐ విజయ కుమార్, 2 టౌన్ సీఐ రాముడు తనిఖీలు నిర్వహించారు.

## పేద ప్రజల ఆశాకిరణం సత్యవరప్రసాద నాయుడు

### అంగరంగ వైభవంగా సత్య వరప్రసాద్ నాయుడు జన్మదిన వేడుకలు
### ప్రసాద్ నాయుడుకి జననీరాజనాలు పలికిన తెదేపా నేతలు
### ఓజిలి కంచుకోటగా కృషి చేసిన నాయకుడు ప్రసాద్ నాయుడు
### కొనియాడిన తెదేపా శ్రేణులు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** అంగరంగ వైభవంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యూనిట్ ఇంచార్జ్ కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు 56జన్మదిన వేడుకలు సోమవారం ఆయన నివాసంలో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అడుగడుగునా జన నీరాజనాలతో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపేందుకు టిడిపి శ్రేణులు భారీగా తరలిరావడంతో కంకణాల రామ్మోహన్ రావు నివాసం కళకళలాడింది. అనంతరం భారీ కేకులను కట్ చేసి శాలువాత సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు తెదేపా నేతలు ఆయన ఉద్దేశించి మాట్లాడుతూ పేద ప్రజల ఆశాకిరణం సత్య వరప్రసాద నాయుడు అని ఓజిలి మండలం తెలుగుదేశం పట్టుకొమ్మ కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న తెదేపా శ్రేణులు తెలియజేశారు. అంతే





కాకుండా కంకణాల సత్యవరప్రసాద్ సేవలను మరింత కొనియాడారు. మరి ముఖ్యంగా తెదేపాకి చేసిన సేవలను వాళ్ళు గుర్తు చేసుకున్నారు. తండ్రి కంకణాల రామ్మోహన్ రావు అడుగుజాడల్లో నడుస్తూ పేదల పక్షాన నిలుస్తూ పేదలకు కొండంత అండగా నిలుస్తున్న మంచి మనసున్న నాయకుడని కొన్ని ఆడారు. పేదల పెన్నిధి బడుగుల ప్రదాత కంకణాలు ప్రతి వరప్రసాద నాయుడు చల్లగా ఉండాలని దీవించారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్య కర్తలకు పండగ ఉండాలని ఆశించారు. ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్‌నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, యూనిట్ ఇన్‌చార్జ్ మైలం జయచంద్రారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కాటూరు కోటేశ్వర రావు, ప్రభాకర్ నాయుడు, ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖలీల్‌భాషా, పలువురు తెలుగుదేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమంగా గ్రావెల్ తరలింపు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** పాలసముద్రం మండలం వనదుర్గాపురం పంచాయతీలో గ్రావెల్ దంద సుమారు 30 టన్నుల కెపాసిటీ కల గ్రావెల్ తో వెళుతున్న 12 టిప్పర్లను పోలీసులు ఆపి తనిఖీ చేయగా సరైన రికార్డులు చూపించకపోవడంతో అడ్డుకున్న తహసిల్దార్ అరుణకుమారి,ఎస్సై చిన్న రెడ్డెప్ప, అధికారులపై రెచ్చిపోతున్న గ్రావెల్ మాఫియా. పూర్తి వివరాలు తెలియాల్సింది.



## లిక్కర్ స్కామ్ కేసులో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి విముక్తి కలగాలని ప్రత్యేక పూజలు

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిపై తప్పుడు కేసుల నుండి విముక్తి కలగాలని లిక్కర్ కేసులో మధ్యంతర బెయిల్ రావడంతో వైకాపా మండల అద్యక్షులు నాగభూషణరెడ్డి ఆద్వర్యంలోలో నెక్కుందిలో వెలసిన అగస్తీశ్వరస్వామి వారి ఆలయంలో టెంకాయలు కొట్టి ప్రత్యేక అభిషేక పూజలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులుగా వైయస్సార్‌పార్టీ చౌడేపల్లి జడ్పీటీసి దామోదర్, వైయస్సార్ పార్టీ ఉపా అధ్యక్షులు జంగాలపల్లి వెంకట్రమణ, మాజీ మండల అధ్యక్షులు అంజిబాబు, రుక్మిణమ్మ, వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షులు నరసింహరెడ్డి యాదవ్, సుధాకర్ రెడ్డి, సర్పంచుల సంఘ అధ్యక్షులు కృష్ణారెడ్డి పూజా కార్యక్రమం అనంతరం మాట్లాడుతూ నేటి కూటమి ప్రభుత్వం పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సంబంధంలేని తప్పుడు కేసులో 40 రోజులకు పైగా ఆదారాలులేకుండా నిర్బంధించడం సమంజసం కాదు అని ఇది కేవలం కక్షపూరితంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, ఎంపిటీసి తొండా శ్రీరాములు, షఫీ, చిన్నా, పరికిదొన బాబు, డిష్ సూరి, సర్పంచులు ఓబుల్ రెడ్డి, శంషీర్ బాషా, కో ఆప్షన్ మెంబర్ రాజా రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, హరీష్ రాయల్ , బాగ్యాలత హరి, రామబాణం శ్రీనివాసులు, చరణ్ రెడ్డి, ప్రమోద్ రెడ్డి వెంకటరమణ రెడ్డి, షేర్‌ఖాన్, సనాఉల్లా, చాంద్ బాషా, నాగేంద్రా, మంజు నాథ్, గోపి, రాంకీ, హరి, గంగాధర్ హరి, వినోద్, గోవర్ధన్ గణేష్, వైకాపానాయకులు పాల్గొన్నారు.



## నేతాజీ రోడ్డు విస్తరణకు ఎమ్మెల్సీ భూమి పూజ

### కుప్పం పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అభివృద్ధి పనులు వేగవంతం

**కుప్పం, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కుప్పం పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అభివృద్ధి పనులు వేగవంతం చేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, కడ అభివృద్ధి కమిటీ రాజకీయ చైర్మన్, టిడిపి సమన్వయ కమిటీ చైర్మన్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ప్రధాన రహదారి నేతాజీ రోడ్డు విస్తరణ పనులకు నాయకులు భూమి పూజను నిర్వహించారు. ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ స్వయంగా ముందుండి ప్రభుత్వ భవనాల ప్రహరీ గోడలను జెసిపి సాయంతో కూల్చి విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారు. ఆయన మాట్లాడుతూ కుప్పం పట్టణానికి మౌలిక వసతులు కల్పించి, రాష్ట్రంలోనే మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దడం మా లక్ష్యమన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ ఆశీస్సులతో కుప్పం అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేస్తామన్నారు. గత అయిదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో కుప్పం అభివృద్ధి పదేళ్ల వెనక్కు వెళ్లిపోయిందన్న భావన నియోజకవర్గ ప్రజలలో బలంగా ఏర్పడింది. అందుకే ఈ పదేళ్ల వెనుకబాటుతనాన్ని కవర్ చేసుకుంటూ, వచ్చే పదేళ్లను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధిని సాకారం చేయడానికి సీఎం సంకల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టిడిపి అధ్యక్షులు రాజ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, కౌన్సిలర్లు జిమ్ దాము, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్ పాల్గొన్నారు.





## రసాభాసగా యూరియా పంపిణీ

### పలుచోట్ల చెదురు బెదురు సంఘటనలు

**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** అన్నదాత కడుపుకోత పంట పండించి యూరియా వేయడానికి నానా కష్టాలు పడుతున్న రైతన్న ను ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.డిమాండ్ ఉన్న విధముగా కాకుండా అరాకొరాగా సరఫరా ఉండటంతో ఒక్కొక్క రైతు సేవాకేంద్రాలలో 150 ప్యాకెట్లు వచ్చాయని, రైతులకు సరిగా అందలేదని రైతులు వాపోయారు. మండలంలోని చారాల, దుర్గసముద్రం, ఆమినిగుంటలలో రసాబసాగా పంపిణీ జరిగింది. అక్కడక్కడ రైతులు ఉద్యోగస్తులపై తిరగబడ్డారు. కొన్ని చోట్ల ప్రశాంతంగా పంపిణీ జరిగింది. ఈవిషయంపై మండల వ్యవసాయాధికారిని వివరణ అడుగగా మండలానికి 81 టన్నుల యూరియా వచ్చిందని,మన మండలంలో సాగుచేసిన హెక్టార్లకు, వచ్చిన స్టాక్‌కు సరిపోతుందని, ఐతే తిరిగి మళ్ళీ ఇండెన్ పెడుతున్నామని, త్వరలోనే తెప్పిస్తామని ఆయన తెల్పారు.





# డేటా చౌర్యం.. నేరం కదా శ్యామ్..

**సొంత పబ్లిసిటీ కోసం శ్యామ్ ఇన్స్టిట్యూషన్స్‌కు సంబంధంలేని మహిళల వివరాలతో నీకేమి సంబంధం...**

**అద్దెకు ర్యాంకులు కొంటూ.. రూ.లక్షలు ఖర్చుపెట్టి ప్రకటనలు ఇస్తావా...**

**మంత్రి నారా లోకేష్ శాఖతో చెలగాటమాడితే.. కటకటాలు తప్పవేమో..?**

ఏపీ క్రైమ్ బ్యూరో, మేజర్‌న్యూస్

**డేటా చౌర్యం.. నేరం కదా శ్యామ్. ఈ విధంగా గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డేటా స్కాం జరిగిందంటూ జరిగిన రచ్చ తెలియంది కాదు. అప్పటి ప్రతిపక్షంగా ఉన్న తెలుగుదేశం ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించింది. ఇప్పుడు విద్యా శాఖలో శ్యామ్ ఇన్స్టిట్యూషన్స్ వారు తమ తప్పుడు ప్రచారం కోసం.. దొంగ దారిలో తెచ్చుకున్న కోచింగ్ టెండర్లను బిల్లులు చేసుకునేందుకు డేటా చోర్యానికి తెగబడుతున్నారు. అద్దెకు ర్యాంకులు కొంటూ రూ.లక్షలు ఖర్చుపెట్టి ప్రకటనలు చేసుకుంటున్నారు. ఈ విధమైన వ్యవహారాన్ని నిశితంగా పరిశీలించిన నేటి దినపత్రిక సూర్య కేస్ స్టడీలో బహిర్గతమైన నిజాలు ఎన్నో ఉన్న వాటిలో కొన్నింటిని పాఠకుల ముందుకు తీసుకొచ్చాం.**













### డేటా.. ఫోటో.. స్కోర్ కార్డు ఎందుకు ఇవ్వాలి..

కడప జిల్లాలో ప్రొద్దుటూరు బీసీ బి కేటగిరీకి చెందిన ఒక అమ్మాయికి (ప్రైవసీ కోసం పేరు చెప్పడం లేదు) ఆన్లైన్ కోచింగ్ ఇవ్వలేదు ప్రైవేట్ కోచింగ్ సెంటర్ లో ఆమె కోచింగ్ తీసుకొని జాబ్ సాధించింది కానీ ఆమెకు పదే పదే కాల్ చేసి ఫోటో, స్కోర్ కార్డ్ అడుగుతున్నారు. ఈ అమ్మాయి కలెక్టర్‌కి కూడా పిర్యాదు చేసింది. ఈ విషయం పై ఎలాంటి స్పందన లేదు.

యి. రేపో మాపో విద్యార్థి సంఘాలు రోడ్లపై కొచ్చి ఆందోళనలు చేసే అవ కాశం లేకపోలేదు.

### డేటా ఇవ్వాల్సిందే అని వాగ్వివాదం..

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరుకు చెందిన ఎస్ జి టి పోస్టుకు చెందిన అమ్మాయికి కూడా కాల్ చేసి ఫోటో, స్కోర్ కార్డ్ అడిగారు ఆ సమయం లో మొబైల్ వారి అన్న దగ్గర ఉంది మా అమ్మాయి కోచింగ్ ఎక్కడ తీసుకోలేదు అన్నప్పటికీ మేము గవర్నమెంట్ ద్వారా మీకు ఇచ్చాము మీరు కంపల్సరీ గా డిటైల్స్ ఇవ్వాల్సిందే అన్నారు చివరకు వాగ్వాదం జరిగి మీకు భవిష్యత్ లో గ్రూప్ 2 కోర్సు ఫ్రీగా ఇస్తాం దయచేసి డీటెయిల్స్ ఇవ్వండి అని వేడుకున్నారు.

### ర్యాంకులు కొని.. రూ.10 లక్షలతో ప్రకటనలు..

ఇక అనంతపురం జిల్లా ధర్మవరం కి చెందిన అమ్మాయి జిల్లా ఫస్ట్ వచ్చింది. ఈమె కూడా ఆన్లైన్ కోచింగ్ తీసుకోలేదు కానీ ఈమె డీటెయిల్స్ వేరే కోచింగ్ సెంటర్ వారు పబ్లిసిటీ చేస్తుంటే ఆ డేటా తస్కరించి ఏకంగా ప్రముఖ దినపత్రికలో 10 లక్షల రూపాయలు వెచ్చించి మాకే ఫస్ట్ ర్యాంక్ అని అడ్వర్టైజ్మెంట్ ఇచ్చారు శ్యామ్ కోచింగ్ సెంటర్ వారు.

### రాష్ట్రస్థాయి ఉద్యమానికి విద్యార్థి సంఘాలు సన్నాహాలు..

శ్యామ్ ఇన్స్టిట్యూషన్స్.. తప్పుడు ప్రకటనలు.. ప్రచారాలతో నిరుద్యోగు లను మోసం చేయడం పట్ల ఇప్పటికే పలువురు అభ్య ర్థులు విద్యార్థి సంఘాలను ఆశ్రయించారు. రాష్ట్ర స్థాయిలో చక్రం తిప్పే శ్యామ్ భరతం పట్టేందుకు రాష్ట్రస్థాయి ఉద్యమాన్ని నిర్మించేందుకు విద్యార్థి సంఘాలు సన్నాహాలు చేశా

### మంత్రి నారా లోకేష్ శాఖతో చెలగాటమాడితే కటకటాలు తప్పవు..

మంత్రి నారా లోకేష్ తో అంత ఈజీగా ఉండదు అని బోగట్ట. మరి అలాంటి మంత్రి నారా లోకేష్ సొంత శాఖతో చెలగాటమాడితే కటకటాలు తప్పవని విద్యావేత్తలు మేధావులు అంటున్నారు. శ్యామ్ తన స్వార్థ ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వ ప్రతిష్టను భ్రష్టు పట్టిస్తున్న రాష్ట్రస్థాయి అధికారులు మేనేజ్ చేస్తున్నట్లు తెలిసింది. విషయం నారా లోకేష్ వరకు పోతే శ్యామ్ కేల్ ఖతం.




## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 238 అర్జీలు

(మొదటిపేజీ తరువాయి)

వేసవి దృష్ట్యా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వ హించిన పిజిఆర్ఎస్ పరిష్కార వేదిక ఆవరణంలో వారియొక్క సమస్యలను సావధానం గా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీఓలు తహసీల్దారులు, ఎంపిడిఓలు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధా నంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. పీజీఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరిం చాలని పెండింగ్ అర్జీలను నిర్దీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్. శుభం బన్సల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, సుధారాణి, రోజ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. పీజీఆర్ఎస్‌కు 238 అర్జీలు వచ్చాయని అధికారులు తెలిపారు. అనంతరం విబిన్న ప్రతిభావంతుల హిజ్రా వయోవృద్ధుల సంక్షేమశాఖ, తిరుపతి వారు సుమారు యాభై వేలు రూపాయలు విలువ గల మూడు చక్రముల సైకిల్-3, వీల్‌చైర్-1, చంక కర్రలు-1 జత ప్రజా సమస్యల పరిష్కార వేదికలో విబిన్న ప్రతిభావంతుల హిజ్రా మరియు వయోవృద్ధుల పీజీఆర్ఎస్ నందు అర్జీలను సమర్పించిన ట్రై సైకిల్, వీల్ చైర్ కావాలని కలెక్టర్ ను కోరగా కలెక్టర్ స్పందిస్తూ తక్షణమే వారికి ట్రై సైకిల్స్, వీల్ చైర్ అందించా లని సంబందిత విబిన్న ప్రతిభావంతుల హిజ్రా వయోవృద్ధుల అధికారిని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శ్రీదేవి, డి.రాజమ్మ, ఏ. మునికృష్ణ రెడ్డి, మున్గరికి మూడు చక్రాల సైకిల్స్, టి సుచింద్రకు ట్రై సైకిల్, మురళికి చంక కర్రలను విబిన్న ప్రతిభావంతుల హిజ్రా వయోవృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వినోద్,జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు తో కలసి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సాల్ అందజేశారు.

## పిజిఆర్ఎస్ వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

(మొదటిపేజీ తరువాయి)

కలెక్టరేట్ ఏఓ వాసుదేవన్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాల పరిమితులో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీదారు సంతృప్తి చెందేలా వేగంగా పరిష్కరించినప్పుడే అధికారులపై విశ్వాసం కలుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, పాల్గొన్నారు.

## పరశరామేశ్వర స్వామి సేవలో తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య

ఏర్పేడు మేజర్‌న్యూస్:

ఏర్పేడు మండలం గుడిమల్లం ఆనందవల్లి సమేత పరశురామేశ్వర స్వామి ఆలయా నికి తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ మౌర్యా విచ్చేశారు. వారిని ఆలయ కార్య నిర్వహణ అధికారి రామచంద్రారెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, స్వామివారి విశిష్టతను తెలి యజేసి, స్వామివారి ప్రత్యేక దర్శనం చేయించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామీణ విస్తరణ కార్యక్రమం ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూ సాంఘిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో పీజీ విద్యార్థుల కోసం గ్రామీణ విస్తరణ కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు రామచంద్రపురం మండలంలోని 10 గ్రామాల్లో గ్రామీణ విస్తరణ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రకాశం భవన్ నుంచి ప్రత్యేక వాహనంలో విద్యార్థులు, అధ్యాపకులు బయలు దేరారు. ఈ సందర్భంగా వాహనాన్ని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుధారణి, సామాజిక శాస్త్రం విభాగాధిపతి ప్రొఫెసర్ జానకిరామయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో సామాజిక సమస్యలపై అవగాహన పెంచడం, డేటాను సేకరించడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం లక్ష్యంగా పనిచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం అవడానికి, రవాణా సౌకర్యాలు కల్పించిన యూనివర్సిటీ వీసీ, రిజిస్ట్రార్లకు వారు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కుసుమ, అకడమిక్ కన్సల్టెంట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.




## రైతులకు యూరియా పంపిణీ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని రైతులకు రైతు క్షేత్రంలో కావలసిన రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ నాగరాజు ,మండల వ్యవసాయ అధికారిణి, హేమలత, మాట్లాడుతూ అవసరమైన రైతులకు యూరియా అందించడం జరుగుతుంది మండలంలో యూరియా కొరత లేదన్నారు. కావలసిన రైతులు రైతు క్షేత్రంలో పట్టాదారు పాస్ పుస్తకం ఆధార్ కార్డు తీసుకుని వచ్చినట్లయితే వారికి అందించడం జరుగుతుందని తెలిపారు.



## రువులు పంపిణీ సద్వినియోగం చేసుకోండి

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని 5 రైతు సేవ కేంద్రాలలో ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సుహార్ లత అన్నారు. సోమవారం పెనుమూరులోని రైతు భరోసా కేంద్రంలో రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నుండి మంజూరైన 6.75 మెట్రిక్ టన్నుల ఎరువుల బస్తాలను 267.రూ రైతులకు అందజేసినట్లు చెప్పారు. అదేవిధంగా పెనుమూరు మండలం ఐదు కస్టర్లలో పెనుమూరు, చింత పెంట, గుంటిపల్లి, కలవగుంట, కామచిన్నయ్య పల్లి గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల వద్ద సిబ్బంది ద్వారా రైతులకి యూరియ ఎరువులను ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యంగా రైతులు ఈ యూరియాలను వరి పంటకే వినియోగించాలని, పశువుల మేత గ్రాస్ కసుకు వాడకూడదని ఆమె తెలిపారు. మండలంలో మిగిలిన పంచాయతీల్లో త్వరలోనే రైతు సేవా కేంద్రాల యందు ఎరువులు పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది ఢిల్లీ బాబు, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.



## గరికపాటి రాజారావు ఆశయాలు కొనసాగిద్దాం

**తిరుపతిరెవెన్యూ, మేజర్‌న్యూస్:** ప్రముఖ ప్రజా కళాకారుడు గరికపాటి రాజారావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కృషి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య తెలిపారు సోమవారం తిరుపతి బైరాగి పట్టెడ లోనే సిపిఐ కార్యాలయంలో డాక్టర్ గరికపాటి రాజారావు 62వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా పాటల నీరాజనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ గరికపాటి రాజారావు సమాజంలో పట్టిపీడిస్తున్న మూఢనమ్మకాలు నిరుద్యోగం నిరక్షరాస్యత ఇతర అనేక అంశాల ను రూపుమాపడానికి ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు . ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ, ప్రజానాట్యమండలి జిల్లా కోశాధికారి బి నాగభూషణం, వివిధ ప్రజా సంఘాల నాయకులు వి ఉదయ్ కుమార్ ప్రవీణ్ నవీన్ మంజుల ,మహేంద్ర ,జనార్ధన్ , పార్వతి తదితరులు పాల్గొన్నారు.



## నాయుడుపేటలో ఇద్దరు మహిళా దొంగలు హల్చల్

**నాయుడుపేట,మేజర్ న్యూస్:** నాయుడుపేటలో ఇద్దరు మహిళా దొంగలు హల్చల్ చేశారు. పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి పాన్ బ్రోకర్స్ బంగారు దుకాణంలో ఇద్దరు మహిళా దొంగలు ప్రవేశించి వెండి గొలుసులను అపహరించేందుకు ప్రయత్నించగా దుకాణదారుడు గుర్తించి కేకలు వేయడంతో ఇద్దరు మహిళా దొంగలు పరుగులు తీశారు. బజార్ వీధికి సమీపంలో ఉన్న రాజగోపాల్ పురం ప్రాంతంలో ఇద్దరు మహిళ దొంగలు పరుగులు తీస్తున్న క్రమంలో స్థానికులు వారిలో ఒకరిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. పట్టుబడిన దొంగలు తిరుపతి ప్రాంతానికి చెందినవారుగా సమాచారం.

## పేద విద్యార్థుల ఫీజు కోసం గిరిధర్ దాతృత్వం

**గూడూరు, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాలలో సోమవారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన సేవా కార్యక్రమాలకు పంచాయతీరాజ్ రిటైడ్ ఇఇ గిరినాథ్ దాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు శిశు మందిరంలో చదివే పేద విద్యార్థుల ఫీజుల నిమిత్తం 37 వేల రూపాయల నగదు చెక్కును అందజేసి, 160 మంది పిల్లలకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు ఎం మురళీరెడ్డి, క్లబ్ అధ్యక్షులు అక్కన రమణయ్య, కార్యదర్శి రవిచంద్ర రెడ్డి, సీనియర్ లయన్ ఎస్కె రియాజ్ అహ్మద్, మయూరి శ్యామ్ యాదవ్, రూపేష్ రెడ్డి, వీరేంద్రనాథ్, రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో యూరియా కొరత అని వైకాపా అసత్య ప్రచారం చేస్తోంది

**- చిత్తూరు జిల్లా టిడిపి నాయకులు**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో యూరియా కొరత ఉందని వైసిపి నాయకులు సరికొత్త నాటకానికి తెర తీశారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ అన్నారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 9 వ తేదీన రైతు పోరు పేరిట సరికొత్త డ్రామా కి రంగం సిద్ధం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత ఉన్నదని ఏ రైతు చెప్పనప్పటికీ కూడా వైసిపి నాయకులు కేవలం రైతులని రెచ్చగొట్టడానికి, తన పేటీఎం బ్యాచ్ తో తప్పుడు పోస్టులు, ప్రచారం చేస్తున్నదని,అనంతపురంలో ఈ నెల 10వ తేదీన సూపర్ సిక్స్-సూపర్ హిట్ కార్యక్రమానికి ప్రజలనుండి వస్తున్న స్పందనను చూసి జడుసుకొని రైతుల పేరుతో సరికొత్త నాటకానికి తెర తీస్తున్నారు. వైసీపీ కార్యకర్తలే ఖాళీ పురుగుల మందుల డబ్బాల్లో మద్యం పోసుకుని తాగి రైతులు ఆత్మహత్యాయత్నం చేస్తున్నట్టు పెద్ద ఎత్తున వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారని, ఈ విషయాన్ని రైతులు ప్రజలు బాగా గమనించాలని, గతంలో జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతుల్ని కనీసం పట్టించుకోని, రైతును దగా చేసిన జగన్మోహన్ రెడ్డి నేడు రైతుల పక్షాన మసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. బంగారు పాల్యంలో మామిడి రైతుల పరామర్శ పేరుతో మామిడికాయల్ని రోడ్డుపై పోసి ట్రాక్టర్లతో తొక్కించినటువంటి పెద్దమనిషి ఈరోజు రైతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని, ఒక పక్క ఉల్లి రైతులు 1500 రూపాయలు గిట్టుబాటు ధర కల్పిస్తా ఉంటే ఉల్లి రైతుల పక్షాన నకిలీ కన్నీరు కారుస్తున్న, నకిలీ రైతు జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఎప్పుడూ లేనివిధంగా ఈసారి అదనంగా, కేంద్రం నుండి యూరియా, డిఏపి, కాంప్లెక్స్ తీసుకొచ్చి నిల్వ ఉంచి ప్రతి రైతుకి అందిస్తుంటే ఈ లెక్కలు తెలియని జగన్మోహన్ రెడ్డి మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నాడని, యూరియా కొరత పైన గానీ, ఉల్లి రైతుల గిట్టుబాటు ధర గురించి గాని, చర్చించాలనుకుంటే అసెంబ్లీకి రావాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, పూతలపట్టు బీసీ సెల్ అధ్యక్షుడు ధరణి ప్రకాష్, చిత్తూరు రూరల్ ఎస్సీ సెల్ నాయకుడు గోవిందరాజులు, బాలకృష్ణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి అనితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోండి

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత ఫేస్ బుక్‌లో పెట్టిన అధికారిక పోస్ట్ పై కొంతమంది వ్యక్తులు అనుచిత, అభ్యంతరకర, మతపరమైన ద్వేషాన్ని రెచ్చగొట్టే విధమైన వ్యాఖ్యలు చేశారని ఇలాంటి వ్యాఖ్యలు ప్రజాప్రతినిధి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే కాకుండా సామాజిక వర్గాల మధ్య విభేదాలు, మతపరమైన విద్వేషాన్ని రెచ్చగొట్టే ప్రమాదం ఉందని చిత్తూరు జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఎం.పి. ప్రకాష్, ఎమ్మార్పీఎస్ నాయకులు కలిసి కుప్పం పోలీస్ స్టేషన్‌లో సోమవారం పిర్యాదు చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక ప్రజాప్రతినిధి గౌరవాన్ని కించపరుస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన సంబంధిత వ్యక్తుల పై తక్షణమే కేసులు నమోదు చేయాలని, సామాజిక వర్గాల మధ్య శాంతి భద్రతలు కాపాడేలా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలనీ వారు డిమాండ్ చేశారు. నిందితులను చట్టం ముందు నిలబెట్టి, కఠిన చర్యలు తీసుకోనే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని ఎం.పి. ప్రకాష్ మాదిగ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కుప్పం ఎంఎస్పి నియోజకవర్గ కో ఇన్చార్జ్ వెంకటేష్, ఎమ్మార్పీఎస్ కుప్పం మండల అధ్యక్షులు రాజేష్, ఎమ్మార్పీఎస్ కుప్పం నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ రాఘవేంద్ర, ఎంఎస్పి రామకుప్పం మండల ఇన్చార్జ్ గోవిందప్ప, మండల అధ్యక్షులు జయప్ప, ఎమ్మార్పీఎస్ యువసేన అధ్యక్షులు పలని, వికలాంగుల నాయకులు, ముత్తు,రాములు పాల్గొన్నారు.



## ముగిసిన ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ వర్క్ షాప్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ రీజనల్ ప్రెసిడెంట్ తహసునీసా బేగం ఆధ్వర్యంలో స్థానిక ఓ ప్రైవేటు హోటల్లో గత రెండు రోజులుగా జరిగిన అంతర్జాతీయ వర్క్ షాప్ సోమవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆ సంస్థ నేషనల్ ప్రెసిడెంట్ మాధవి హాజరయ్యారయ్యారు. ఈ సందర్భంగా 25 మంది ఇంపాక్ట్ ఇంటర్నేషన్ ట్రైనర్లకి లీడర్షిప్ క్వాలిటీస్ తో పాటు బిజినెస్ డెవలప్మెంట్ పై మెలుకువలపై శిక్షణ ఇచ్చారు. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ లో లీడర్షిప్, బిజినెస్ ట్రైనింగ్ సర్వీస్ అండ్ నారీ సెల్ కి సంబంధించిన అన్ని కార్యక్రమాలు సమాజానికి ఉపయోగపడేలాగా ఇంపాక్ట్ నిర్వహిస్తుందని తెలియజేశారు. అనంతరం నూతన కమిటీ ప్రెసిడెంట్లుగా ఎన్నికైన వారిచే ప్రమాణ స్వీకారం చేయించి మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ రామచంద్రుడు, ఇంపాక్ట్ ప్రతినిధులు లక్ష్మీ ప్రసన్న కుమార్, నాగేశ్వర్ రావు, ధనుంజయ, సునీల్ నాయక్, ప్రసాద్, అనితారెడ్డి, మాధవి, మునీంద్రాలు పాల్గొన్నారు.



## టీటీడీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యునైటెడ్ ఫ్రంట్ నూతన కార్యవర్గం

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం స్టాఫ్ అండ్ వర్కర్స్ యునైటెడ్ ఫ్రంట్ (సిఐటియు అనుబంధం) నూతన కార్యవర్గాన్ని 40 వ వార్షికోత్సవ మహాసభ ఎన్నుకుంది. సోమవారం వివరాలను ప్రధాన కార్యదర్శి కాటా గుణశేఖర్ తెలిపారు. గౌరవాధ్యక్షులుగా జి. వెంకటేశం, గౌరవ సలహాదారుగా కేఎస్ఎన్ ప్రసాదరావు అధ్యక్షులుగా ఎన్. పద్మనాభం, ప్రధాన కార్యదర్శిగా కాటా గుణశేఖర్, కోశాధికారిగా పి. రాము ఎన్నికయ్యారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా పూజారి రత్న ప్రభాకర్, వి. వెంకటరమణ, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఏ. నరేష్, టి. శ్రీనివాసులు, ఆర్. వేణుగోపాల్ ఉపాధ్యక్షులుగా ఏ. నాగరత్నం, డి. యుగేంద్రరావు బి. హనుమంత్ రెడ్డి, పట్నం దయాకర్, ధారా రవికుమార్, ఎం. మురళి, కే శ్రీనివాసులు, డి. చంద్రనాయక్, జాయింట్ సెక్రటరీలుగా బి. సుబ్రహ్మణ్యం, ఎస్ వెంకట ముని రాజు, పి. రాజశేఖర్, వి ముని కిరణ్ కుమార్, బాలాజీ, ఎం శివయ్య, ఏ. మురళీమోహన్, మహిళా కార్యదర్శులుగా జి శ్రీలక్ష్మి, వి ఆదిలక్ష్మి, వై ప్రతిభా భారతి, కార్యవర్గ సభ్యులుగా పవన్, పురుషోత్తం, అశోక్, గోవిందప్ప, నరేష్ కుమార్, ప్రభాకర్, ఎస్ భాస్కర్ రావు, ఏ మధుసూదన్ రావు, టి వెంకట ముని, కే ధనుంజయులు, ఎస్ చొక్కలింగం, నిరంజన్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మునికృష్ణ, గోపి, నిర్మల, చంద్రశేఖర్ రెడ్డి, గోపాల్, పి మధుసూదన్ రావు, కృష్ణవేణి తదితరులు ఎన్నికయ్యారు.



## మృత్యుంజయ స్వామికి విశేష పూజలు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్ న్యూస్:** శ్రీ కాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయ స్వామికి సోమవారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయంలోని స్వామివారి మూలవిరాట్టుకు విభూతి, చందనం, తేనే, పన్నీరు తదితర సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం విశేష పూమాలికలతో అలంకరించి, హారతులు ఇచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.



## గురువులే దేశ నిర్మాణ శిల్పులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో గురుపూజోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ సి భువనేశ్వరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురువులు దేశ నిర్మాణ శిల్పులని కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తి కేవలం ఉద్యోగం కాదని, భావి భారత పౌరులను తీర్చిదిద్దే మహోన్నతమైన వృత్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు,



## ఎయిడ్స్‌పట్ల యువత అవగాహన కలిగి ఉండాలి



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయి డ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో కోర్ ఎన్ హెచ్ ఓ చిత్తూరు సంస్థ సిబ్బంది పీఎం సద్దామ్, ఓ పీ లక్ష్మీ సోమవారం నగరం లోని స్థానిక బిఎస్ఎన్ జూనియర్ కళా శాల నందు ఎయిడ్స్ పై విద్యార్థు లకు అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్, అధ్యాపక సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అనాథ శవానికి దహన సంస్కారాలు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ విధుల్లో ప్లాస్టిక్ కాగితాలు, ప్లాస్టిక్ పేపర్లు, ప్లాస్టిక్ బాటిల్లు ఏరుకుని జీవించే దాదాపు 90 సంవత్సరాల అనాథమహిళ పట్టణంలో సోమవారం మృతి చెందింది. ఈ మహిళకి పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న అశ్వత్ నారాయణ సోమ వారం దహన సంస్కారాలు చేశారు. గతంలోనూ అనాథ శవాలకు దహన క్రియలు చేశారు. ఇటువంటి దాన గుణం కలిగిన ఏఎస్ఐ మన పట్టణంలో విధులు నిర్వహించటం గర్వకారణ మని ఆయనకు పట్టణ ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.

## మల్లారెడ్డికి ఘన స్వాగతం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చామకూర. మల్లారెడ్డి తెలంగాణ విద్యా సంస్థల అధినేత బర్త్ డే సందర్భంగా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనంకు విచ్చేశారు. ఈ సందర్భంగా రేణిగుంట విమానాశ్రయంలో వారికి ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దలు గుర్రపు శ్రీధర్ రెడ్డి మల్లారెడ్డి అల్లుడు గౌడ్ సంఘం నాయకులు ఉదయగిరి మోహన్ గౌడ్, పర్యతాల చంద్రశేఖర్ గౌడ్ శ్రీరాములు గౌడ్ పురుషోత్తం గౌడ్, ఆనంద్ గౌడ్ . అంకయ్య గౌడ్ . దొరబాబు గౌడ్, విద్యార్థులు టి యువసాయి గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులందరూ ఘన స్వాగతం పలకడం జరిగింది.

## రేపు జిల్లా బాలబాలికల అర్చరీ జట్లు ఎంపిక

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఈనెల 10వ తేదీ శ్రీకాళహస్తి ఎస్వి డిగ్రీ కళాశాలలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అండర్ 11 14 17 19 బాల బాలికల ఆర్చరీ జట్లు ఎంపిక నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి పి.కిషోర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే 11వ తేదీ గురువారం ఎస్ వి యు ఆర్ట్స్ కళాశాలలోని శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో స్కేటింగ్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఎంపిక పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు వారి సొంత పరికరాలు వెంట తెచ్చుకోవాలని సూచించారు. ఆర్చరీ జట్టు ఎంపిక వివరాలకు 9290502041,7013582801, స్కేటింగ్ జట్టు ఎంపిక వివరాలకు 9985533560 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## హైస్కూల్లో మౌలిక వసతులు కల్పించండి



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు జడ్పీ హై స్కూల్ లో మౌలిక సదుపాయాలు గురించి హైస్కూల్ హెడ్ మాస్టర్‌ని మండలం టిడిపి అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ పి.మునిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పేద వైద్య విద్యార్థిని రాష్ట్ర లైవ్ స్టాక్ డైరెక్టర్ చేయూత



**చిల్లకూరు, మేజర్ న్యూస్:** చిల్లకూరు మండలం బల్లవోలు గ్రామంలో ఇటీవల కూటమి ప్రభుత్వం విడుదల చేసిన ఆల్ ఇండియా స్థాయిలోని నీట్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 3200 ర్యాంకు సాధించి నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి కళాశాలలో ఉచిత మెడిసిన్ సీటు సంపాదించిన జనని విషయం తెలుసుకున్నటువంటి రాష్ట్ర లైవ్ స్టాక్ డైరెక్టర్ మరియు రాష్ట్ర మహిళా కార్యదర్శి దంపతులు ఈరోజు బల్లవోలు విద్యార్థిని ఇన్నమాల జననికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం జేయడం జరిగింది. జననికి సహాయం చేసిన శ్రీనివాసులు , లీలావతి దంపతులు ఇరువురిని స్థానిక టిడిపి నేత దువ్వూరు వినయ్ కుమార్ రెడ్డి , మోమిడి గ్రామ టిడిపి నాయకుడు మేఘనూరు వెంకట కృష్ణయ్య, తమిన పట్నం గ్రామ టిడిపి నాయకుడు కోట సతీష్ యాదవ్ జనని తండ్రి ఇన్నమాల వెంకట రమణయ్య లు ఘనంగా సన్మానించి ఆమెకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓడూరు గ్రామ టిడిపి నాయకులు, యువత, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధిక దిగుబడులపై రైతులకు అవగాహన కార్యక్రమం

**శాంతిపురం, మేజర్ న్యూస్:** అధిక దిగుబడుల కోసం మేలైన తీగ జాతి చిక్కుడు అంకుర్ 427 రకాన్ని వాడాలని టిసిఎం బాస్ రెడ్డి పి పి మణి భూషణ్ రెడ్డి అన్నారు.మండల పరిధిలోని చౌడంపల్లి గ్రామంలో రైతుల అవగాహన కార్యక్రమాన్ని అంకుర్ 427 దానిపై నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతి రైతు అధిక దిగుబడులు సాధించి అధిక ఆదాయాన్ని పొందడం కోసం ప్రతి ఒక్కరు అంకుర్ తీగ జాతి చిక్కుడుని ఉపయోగించుకోవాలని వారు తెలిపారు.దీనివల్ల అధిక లాభంతో పాటు అధిక



డబ్బులు కూడా సంపాదించు కోవచ్చని వారు సూచించారు.ప్రతి రైతు దీనివల్ల ఆదాయం పొంది ర రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీ అగ్రోస్ రాజేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్దపీట : వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్

- రూ.28 లక్షలతో సాయిల్ టెస్టింగ్ ల్యాబ్
- అధినేత నమ్మకాన్ని నిలబెట్టుకొనే విధంగా
- మార్కెట్ యార్డును అభివృద్ధి కృషి : జిఎం.రాజు



**కుప్పం, మేజర్‌న్యూస్:** వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని..కుప్పం వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ జి.యం.రాజు పేర్కొన్నారు. సోమవారం స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్‌గా నూతన కమిటీ ఎన్నికైన తరువాత మొదటి సారిగా పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్నివిధాల కృషి చేస్తుందని, అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను రైతులకు అందజేస్తామని చెప్పారు.మట్టి పరీక్షలు చేసి.. ఏ మట్టిలో ఏ పంట వేయాలి..అనే ఉద్దేశంతో రూ.29 లక్షలతో కుప్పం సాయిల్ టెస్టింగ్ ల్యాబ్‌ను సీఎం చంద్రబాబు కేటాయించారని తెలిపారు.రైతులు యూరియా వినియోగాన్ని తగ్గించాలని సూచించారు.రసాయన మందులకు బదులుగా జీవన రసాయనాలు, జీవ ఎరువులు వాడడం ద్వారా భూసారాన్ని కాపాడుకోవచ్చునీ సూచించారు.దీనిద్వారా తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఉత్పత్తితో ఎక్కువ దిగుబడి వస్తుంది అని తెలిపారు.ఎంత అవసరం ఉందో అంత సరఫరా చేయడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. రైతులకు తొందరలో మార్కెట్ యార్డులోనే నాణ్యమైన మందులు పంపిణీ చేస్తామన్నారు.వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లభించేలా కృషి చేస్తామని అన్నారు. కుప్పంలో ఏమి జరుగుతుందో వాస్తవాలు తెలుసుకోకుండా వైకాపా ఇంచార్జి భరత్ తమ పార్టీ ఉనికిని కాపాడుకోడానికే లేనిపోని విమర్శలు చేస్తున్నారన్నారు. ప్రజలు వైసీపీ పార్టీని పూర్తిగా మరిచిపోయే పరిస్థితి వచ్చిందని, ఈ పరిస్థితుల్లో తమ ఉనికిని కాపాడుకోడానికే వైసీపీ నాయకులు లేనిపోని విమర్శలు చేస్తున్నారన్నారు. ప్రతిపక్ష నాయకులు ఎన్ని మాయలు చేసినా, నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని వారు అన్నారు.కూటమి ప్రభుత్వ హయాంలో రైతులందరూ సంతోషంగా ఉన్నారని, మార్కెట్ యార్డును అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి తమ పై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకొని నిత్యం రైతులకు అందుబాటులో ఉండి వారి ప్రయోజనాలు అనుగుణంగా కృషి చేస్తామని వారు స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జి.యం.రాజు, వైస్ చైర్మన్ ప్రియా శరవణ, డైరెక్టర్లు తులసి బాబు, సుబ్బు గౌడు, చంద్రకళ, పవన్ కుమార్, శ్యామలమ్మ, హరినాథ్ రెడ్డి, జి.వడివేలు, వల్లియప్ప, భానుమూర్తి, ఉదయ్ కుమార్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా షూటింగ్ బాల్ జట్ల ఎంపిక

**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జీవకోనలోని విశ్వం హై స్కూల్‌లో షూటింగ్ బాల్ జూని యర్ బాలబాలికల జిల్లా జట్ల ఎంపిక పోటీలు సోమవారం నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుంచి సుమారు 100 మంది క్రీడాకారులు పాల్గొన్నారని జిల్లా కార్యదర్శి టి.వినీత తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వం విద్యా సంస్థల డైరెక్టర్ ఎన్.విశ్వచందన్ రెడ్డి హాజరై ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల తిరుగుతాయన్నారు. తద్వారా జట్టులోని క్రీడాకారులు మరింత ఉన్నత స్థాయికి ఎదిగేందుకు దోహదపడతాయని తెలిపారు. షూటింగ్ బాల్ క్రీడ ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు అవకాశాలు ఉన్నాయన్నారు. ఎంపికైన బాలబాలికలు భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షూటింగ్ బాల్ అంతర్జాతీయ క్రీడాకారుడు యూసఫ్, షూటింగ్ బాల్ జిల్లా అధ్యక్షులు రతన్ కుమార్, జాయింట్ సెక్రటరీ బి. కృష్ణయ్య, కోశాధికారి సత్యా, పీఈటిలు నరేష్, హరినాయక్, హరిబాబు పాల్గొన్నారు.

**ఎంపికైన బాలబాలికల జట్లు:** షూటింగ్ బాల్ జూనియర్ బాలబాలికల జిల్లా జట్లలో శ్రావణ్, నిఖిల్, వరుణ్ కుమార్, గౌతమ్, సతీష్, కన్నా రెడ్డి, జగదీష్, అనిల్, కేదారేశ్వర్, గగన్, తేజ, వేద విహల్, స్వామి నాథన్, రిషి కేశవ్, ప్రశాంత్, ఇంతియాజ్, అజిత్, అఖిల్, బాల కౌశిక్. యామ్ని, అంజు, సహస్ర, అక్షయ, హారిక, సంజన, మహాలక్ష్మి, జశ్విక, మధుహిత, నవనీత, కవిత, శర్వాణి, కీర్తన, ప్రియా, హర్షిని ఎంపికయ్యారు.

## కూటమి ప్రభుత్వ అరాచకాలు ప్రశ్నిద్దాం



**గూడూరు, మేజర్‌న్యూస్ :** గూడూరు లోని సనత్ నగర్ లో ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పాల్గొన్న వెంకటగిరి నియోజకవర్గం వైఎస్సార్సీపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఈ సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వలన రైతుల పడుతున్న ఇబ్బందులను, బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్న యూరియా గురించి కళ్ళు ఉండి కనబడని, చెవులు ఉండి వినబడని ఈ కూటమి ప్రభుత్వానికి నాలుగు మంచి విషయాలు చెప్పాలనే ఉద్దేశంతో మంగళవారం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఉదయం 9 గంటలకు క్లాక్ టవర్ నుండి సబ్ కలెక్టర్ ఆఫీస్ కి వెళ్లి వినతి పత్రం అందజేస్తామని కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకం గురించి విలేకరులకు వివరించారు.

## మేళచూరులో ఆధార్ క్యాంప్



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని సోమవారం మేళచూరు గ్రామ సచివాల యంలో ప్రత్యేక ఆధార్ క్యాంపు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గ్రామ సచివాలయంలో మండల అధికారులు విద్యా శాఖ గ్రామ సచివాలయం సిబ్బంది ఉపాధ్యాయ బృందం ప్రగతి స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా ఆధార్ కార్డు లేని పాఠశాల విద్యార్థు లను గ్రామస్తులను గుర్తించి పాఠశాల విద్యార్థులకు మాండేటరీ బయోమెట్రిక్ అప్డేట్ చేయడం దుమిసైల్ బర్త్ సర్టిఫికెట్ ద్వారా ఆధార్ నమోదు చేశారు. కొందరికి ఆధార్ కార్డు నమోదు చేయడం తెలియక పోవడంతో చాలామంది ఆధార్ కార్డు నమోదు చేసుకోలేక ఇబ్బందులు పడుతుండటం గమనించి ఈ ప్రత్యేక శిబిరం గిరిజన సంక్షేమ శాఖ ద్వారా కరెక్ట్ ప్రత్యేక చొరవ తీసుకొని ఈ శిబిరాలు నిర్వహిస్తున్నారు, శ్రీకాళహస్తి మండలంలో ఈ వారంలో ఎంపిక చేసిన గ్రామ సచివాల యాలల్లో ఆధార్ నమోదు చేసుకొని ఉపయోగించుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులు తెలిపారు, గ్రామ సచివాలయం వద్ద పలు వురు పాఠశాల విద్యార్థులు గ్రామస్తులు హాజరై ఆధార్ నమోదు చేసు కున్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ధనలక్ష్మి, పవిత్ర బ్రాహ్మణపల్లి, మహిళా పోలీసు హేమావతి, వెల్ఫేర్ అసిస్టెంట్ రేవతి గిరీష్, ప్రగతి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ రామచంద్ర య్య, గిరిజన సంక్షేమ శాఖ కోఆర్డినేటర్ బషీర్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల ఫిర్యాదులు త్వరగా పరిష్కరించండి



**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పిర్యాదులను త్వరగా పరిష్కరించండి అని తాసిల్దార్ లోకనాథ పిళ్లై అన్నారు ఎస్ఆర్ పురం తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికల భాగంగా సమస్యల అర్జీలపై సిబ్బందికి పలు సూచనలు అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యుటేషన్ 3 రేషన్ కార్డు 2 దారి సమస్య 4 మొత్తం తొమ్మిది అర్జీలు రాగా అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో అర్జీదారులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టు క్రిమిసంహారక మందులు సరఫరాకు దరఖాస్తుల ఆహ్వానం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లా పట్టు పరిశ్రమ ద్వారా పట్టు రైతులకు క్రిమిసంహారక మందులు సరఫరా చేసేందుకు వివిధ సం స్థల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమా ర్ ఒక ప్రకటనలో తెలిపారు. సున్నము, బ్లీచింగ్ పొడి, అస్త్ర, సాని టిక్, ఈజిసైడ్, సురక్ష, అంకుష్ ఇతర క్రిమి సంహారక మందుల కోసం ఈ నెల 11వ తేదీ నుండి 18 వ తేదీ వరకు వివిధ సంస్థల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. పని వేళల్లో దరఖా స్తులు పట్టు పరిశ్రమ అధికారి, ఇరువారం, చిత్తూరు వారి కార్యాల యంలో ఏర్పాటు చేసిన బాక్స్ లో వేయాలన్నారు. ఇతర వివరాలకు 9866699198 నెంబర్ కు సంప్రదించాలని సూచించారు.

## తిరుపతి జిల్లాకు జోనా, వేగా, సిరి మూడు జాగిలాలు

**బెల్జియన్ మలినోయిస్ జాతికి చెందిన జాగిలాలు**

**రాష్ట్రంలోనే మొదటిసారిగా డుయల్ ట్రైనింగ్ (సబ్జెక్ట్ నార్కోటిక్స్ గంజా) పొందిన మూడు జాగిలాలు**

**ప్రతి జాగిలం 10 నెలల పాటు డ్యూయల్ ట్రైనింగ్ -సబ్జెక్ట్ నార్కోటిక్స్ గంజా ట్రాకింగ్‌లలో శిక్షణ**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లోని ఇంటెలిజెన్స్ అదనపు డిజిపి ఆదేశాల మేరకు, తిరుపతి పోలీస్ జిల్లాకు మూడు జాగిలములు జోనా, వేగా, సిరి కేటాయించారు. ప్రతి జాగిలము 10 నెలల పాటు డ్యూయల్ ట్రైనింగ్ -సబ్జెక్ట్ నార్కోటిక్స్ గంజా ట్రాకింగ్ లలో శిక్షణను పొందడం జరిగినది. ఈ శిక్షణ విజయవంతంగా పూర్తయిన తర్వాత, మూడు జాగిలములు వాటి నిర్వాహకులు జనంద కుమార్, తిమ్మయ్య, రావీన్ వర్మ, రెడ్డి ప్రకాష్, శ్రీనివాసులు. సోమవారం తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు వద్ద రిపోర్ట్ చేయడము జరిగినది. జిల్లా ఎస్పీ వాటి ప్రత్యేకతలను అడిగి తెలుసుకున్నారు. ఈ మూడు జాగిలాలను తిరుమల బ్రహ్మోత్సవాల నిమిత్తం ఉపయోగించడం జరుగుతుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ డీఎస్పీ ఆర్మ్‌డ్ రిజర్వుడ్ రాజశేఖర్ ఎంటిఓ, పోతరాజు, సాదిక్ ఆలీ, సిఐ ఎస్సై సిబ్బంది పాల్గొన్నారు.



## ముగిసిన చంద్ర గ్రహణం.. శ్రీవారి ఆలయంలో దర్శనం ప్రారంభం





**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి ఆలయంలో సోమవారం ఉదయం 6 గంటల నుండి భక్తులకు దర్శనం ప్రారంభమైంది. ఆదివారం రాత్రి 9.50 నుండి 1.31 గంటల వరకు చంద్ర గ్రహణం ఉన్న కారణంగా ముందుగా నిర్ణయించిన ప్రకారం సాయంత్రం 3.30 గంటలకు ఆలయం తలుపులు మూశారు.దాదాపు 12 గంటల అనంతరం సోమవారం ఉదయం 3 గంటలకు ఆలయ తలుపులు తెరిచారు. ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం, కైంకర్యాలు నిర్వహించారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు.

**అన్నప్రసాద వితరణ ప్రారంభం...** ఉదయం 8.30 నుండి యధా విధిగా అన్నప్రసాద వితరణ. చంద్ర గ్రహణం కారణంగా ఆదివారం మధ్యాహ్నం 3గంటలకు మూసివేసిన తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్సును 7.30 గంటలకు తెరిచారు. వంటశాల శుద్ధి అనంతరం ఉదయం 8.30 గంటల నుండి భక్తులకు అన్న ప్రసాద వితరణ ప్రారంభమైంది.



## శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల ప్రత్యేక కథనం 2025

### అలంకార ప్రియుని సేవలో అనునిత్యం తరిస్తున్న సుగంధ పుష్ప మాలలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** పుష్పాలంకార ప్రియుడైన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిర్వహించే అనేక సేవలలో పుష్పకైంకర్యం అత్యంత ప్రియమైనది. పవిత్రమైన "తిరువాయ్ మొళి" అనే ప్రాచీన తమిళ గ్రంథంలో కూడ పేర్కొన్నారు. స్వామివారి ఆపాదమస్తకం వివిధ రకాల సుగంధ భరిత కుసుమాలతో సర్వాంగ సుందరంగా అలంకరించే ఈ పుష్పహారాల వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. **1.శిఖామణి:–** కిరీటం మీదనుంచి రెండు భుజాలమీది వరకు అలంకరింపబడే ఒకేఒక దండను 'శిఖామణి' అంటారు. ఇది ఎనిమిది మూరల దండ. **2.సాలిగ్రామ మాల:–** శ్రీవారి భుజాల నుండి ఇరువైపులా పాదాల వరకు వేలాడుతూవున్న సాలగ్రామాల మాలలకు ఆనుకొని వేలాడదీస్తూ అలంకరింప బడే పొడవైన పూలమాలలు. ఇవి రెండు మాలలు. ఒక్కొక్కటి సుమారు 4 మూరలు. **3.కంఠసరి:–** రెండు భజాలమీదికి అలంకరింపబడే దండ ఒకటి మూడున్నర మూరలు. **4.వక్షస్థల లక్ష్మి:–** శ్రీవారి వక్షఃస్థలంలో ఉన్న శ్రీదేవి భూదేవులకు రెండుదండలు ఒక్కొక్కటి ఒకటిన్నర మూర. **5. శంఖుచక్రం:–** శంఖుచక్రాలకు రెండు దండలు. ఒక్కొక్కటి ఒకమూర. **6.కఠారిసరం:–** శ్రీస్వామి వారి బొడ్డునవున్న నందక ఖడ్గానికి అలంకరించే దండ ఒకటి. రెండుమూరలు. **7.తావళములు:–** రెండు మోచేతుల కింద, నడుము నుండి మోకాళ్ళపై హారాలుగా, మోకాళ్ళ నుండి పాదాల వరకు జీరాడుతూ వేలాడదీసే మూడు దండలు. 1 మూడు మూరలు 2. మూడున్నర మూరలు 3. నాలుగు మూరలు. **8.తిరువడి దండలు:–** శ్రీస్వామివారి పాదాలపై చుట్టూ అలంకరించే రెండు దండలు. ఒక్కొక్కటి ఒక్క మూర. ప్రతి గురువారం జరిగే "పూలంగి సేవ"లో మాత్రమే శ్రీస్వామివారి మూలమూర్తికి ఆభరణాలన్నీ తీసివేసి, పైపేర్కొన్న మాలలతో పాటు నిలువెల్ల స్వామివారిని విశేషంగా పూలమాలలతో అలంకరిస్తారు.



జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116 |
|---|---|

## రూ.60లక్షల విలువైన ఎర్రచందనం దుంగలు స్వాధీనం

### ఆరుగురు స్మగ్లర్లు అరెస్ట్
### లాగేజ్ వ్యాను, కారుతో సహా టూవీలర్ సీజ్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి అలిపిరి చెర్లోపల్లి మార్గంలోని అటవీప్రాంతంలో కర్ణాటకకు తరలిస్తున్న 5 ఎర్రచందనం వేర్లతో 36 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఆరుగురు స్మగ్లరును టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. ఇంకా లగేజీవ్యాను, కారుతో సహా టూ వీలర్లను సీజ్ చేశారు. టాస్క్‌ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బరాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్‌ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిఎస్పీ ఎండీ షరీఫ్ మార్గ నిర్దేశకత్వంలో ఆర్ఐ సాయిగిరిధర్‌కు చెందిన ఆర్ఎస్ఐ లింగాధర్ టీమ్ అటవీ సిబ్బంది చైతన్య, కిషోర్ లతో కలసి అలిపిరి నుంచి చెర్లోపల్లి వైపుగా కూంబింగ్ చేపట్టింది. అరవింద్ ఐ ఆసుపత్రి సమీపంలో అటవీ ప్రాంతంలో కొన్ని వాహనాలు కనిపించాయి. వాటిని సమీపించడంతో కొంతమంది వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించారు. దీంతో టాస్క్ ఫోర్స్ సిబ్బంది వారిని వెంబడించి ఆరుగురిని పట్టుకున్నారు. వాహనాలు తనిఖీ చేయగా 27ఎర్రచందనం దుంగలు లభించాయి. పరిసరాల్లో మరో 9కనిపించాయి. మొత్తం 36 దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.60 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. పట్టుబడిన వారిని విచారించగా వారిలో ముగ్గురు కర్నాటకలోని కట్టిగేనా హల్లి, మరో ముగ్గురు అన్నమయ్య, చిత్తూరు, నెల్లూరు జిల్లాలకు చెందిన వారుగా గుర్తించారు. వాహనాలు, దుంగలతో సహా వారిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. వారిని డీఎస్పీ వి.శ్రీనివాస రెడ్డి, ఏసీఎఫ్ జె.శ్రీనివాస్‌లు విచారించారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు

కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.

పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

గంగాధర నెల్లూరు నియోజకవర్గం :
1.గంగాధర నెల్లూరు

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116 |
|---|---|

## కిరణ్ కుమార్‌కు డాక్టరేట్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ లోని భౌతిక శాస్త్ర విభాగం, పరిశోధక విద్యార్థి బొంగాని కిరణ్ కుమార్ కు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి డా.బి.రాజమాణిక్యం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొఫెసర్. బి.దేవ ప్రసాద్ రాజు పర్యవేక్షణలో "ఆప్టికల్ అండ్ లుమినిసెన్స్ ప్రాపర్టీస్ ఆఫ్ నియోడియం, ఇటర్బియం, నియోడియం ఎర్బియం డోప్డ్ ఆక్సిఫ్లోరైడ్ గ్లాసెస్ ఫర్ ఫోటోనిక్ అప్లికేషన్స్" అంశంపై పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించారు. ఇందుకుగాను బొంగాని కిరణ్ కుమార్ కు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు వెల్లడించారు. ఈయన రూపొందించిన పలు పరిశోధన పత్రాలు అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురితం అయ్యాయి. పలు అంతర్జాతీయ, జాతీయ సదస్సులలో పరిశోధన పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు పరిశోధన విద్యార్థులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## శ్రీకాళహస్తిలో రైతులకు యూరియా అందించాలి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి ఎండిఓ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యదర్శి కామ్రేడ్ మురళి మాట్లాడుతూ రైతులకు సరిపడా యూరియాను అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలమై అయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి యూరియాను రాష్ట్రానికి తీసుకో రావడంలో కూటమి ప్రభుత్వం విఫలమయ్యిందన్నారు ఎరువులు పురుగులు మందులు అధిక ధరలకు విక్రయిస్తున్న డీలర్లపై చర్యలు తీసుకోవాలని వారి లైసెన్సులు రద్దు చేయాలని రైతులకు సరిపడా యూరియాను వెంటనే అందించాలని రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేసి రైతులకు అండగా నిలబడతామన్నారు. అనంతరం ఇంచార్జ్ ఎంపీడీవోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి జనమాలు గురవయ్య, మండల కార్యదర్శులు మంచెల శివకుమార్, శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శులు గోపి, పట్టణ నాయకులు అయ్యప్ప, మురళి, జనార్ధన్ ప్రజానాట్య మండల జిల్లా అధ్యక్షులు చారుశీల, రైతులు మనీ, రామ్మూర్తి కృష్ణయ్య, గుర్రప్ప, సత్య, సాంబ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యనాథ్ జ్యోతిర్లింగం ఆలయాన్ని దర్శించుకున్న బీజేపీ నాయకులు



**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరం మండలం చెందిన బిజెపి నాయకులు సోమవారం జార్ఖండ్ రాష్ట్రములో ఉన్న వైద్య నాథ్ జ్యోతిర్లింగము స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బి జె పి సీనియర్ నాయకులు నడింపల్లి.యువరాజు వీరి బృందం పాల్గొన్నారు.

## యూరియా కొరత పై వామపక్షాల పోరు



**చిల్లకూరు, మేజర్ న్యూస్:** రైతులకు ఎరువులు, యూరియా కొరత లేకుండా అరికట్టాలని,రైతులకు సకాలంలో అందేలా చూడాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్ ప్రభాకర్ తదితరులు కోరారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద పార్టీ అద్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది.రాష్ట్ర సమితి పిలుపు మేరకు నిర్వహించిన ధర్నాలో నాయకులు,కార్మికులు పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి శశి కుమార్,మండల కార్యదర్శి రమేష్, ఎ.ఐ.టి.యు.సి నియోజకవర్గ కార్యదర్శి నారాయణ,ఎ.ఐ.వై..ఎఫ్ నాయకులు సునీల్,నాయకులు గోపాల్,వెంకటేశ్వర్లు,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ నిర్లక్ష్యం ఆందోళన



**చిల్లకూరు, మేజర్ న్యూస్:** మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో అధికారులు అందుబాటులో ఉండడం లేదని,సమస్యలు చెప్పుకునేందుకు వస్తే మద్యాహ్నం 12 గంటలు అయినా కార్యాలయం తెరుచుకోలేదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ తదితరులు తెలిపారు.చిల్లకూరులోని ఏ.వో కార్యాలయం వద్ద అధికారులు లేక పోవడంతో వారు నిరసన వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని కలెక్టర్ ద్రుష్టికి తీసుకెళుతామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి శశి కుమార్,మండల కార్యదర్శి రమేష్,ఎఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి నారాయణ,ఎఐవైఎఫ్ నాయకులు సునీల్,నాయకులు గోపాల్,వెంకటేశ్వర్లు,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తంబవాని గుంట మున్సిపల్ స్కూల్ ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. శివ జ్యోతి నగర్ లోని మున్సిపల్ స్కూల్లో సోమవారం ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ కమిటీ చైర్మన్ కదిరి రాజేంద్ర హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి అభినందించారు. విద్యులు నేర్పే గురువులు దేవుడితో సమానమని, వారు నేర్పిన విద్యాబుద్ధిలే రేపటి భావితరాల పౌరులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మునిరత్నం, టీటీడీ దాసన్న, మనీషా గుప్తా, టెలికాం మునిరత్నం, స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కూటమిలో పేదలకు వైద్య విద్యను దూరం




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలో పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తోందని, ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను ప్రభుత్వం తక్షణం ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఉదయ్, ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఎమ్మార్ పల్లి కూడలిలో ఏఐఎస్ఎఫ్ నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రంలో 10 ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణచేసే ప్రయత్నం చేయడం దారుణమన్నారు. పీపీపీ విధానం అమలు చేస్తే వందలాది మంది ప్రతిభగల, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఎంబీబీఎస్ విద్య దూరమౌతుందని ఆవేధన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి 14 మెడికల్ కళాశాలలకు శంకుస్థాపన చేశారన్నారు. మంత్రి నారా లోకేశ్ నాడు తన సొంత నియోజకవర్గం మంగళగిరిలో జరిగిన యువగళం పాదయాత్రలో తాము అధికారంలోకి వచ్చాక జీవో నంబర్ 107, 108 ను 100 రోజుల్లోనే రద్దు చేసి వైద్య కళాశాలలను నూరుశాతం ప్రభుత్వ కళాశాలలుగా కొనసాగిస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చాక పీపీపీ విధానాన్ని తీసుకొచ్చి వైద్య కళాశాలలను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని దుయ్యబట్టారు. ఈ అనాలోచిత నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ వినయ్, ఓం రాజు, మోహన్, నాయకులు గ్రేస్, హరీష్, అఖిల్, బాలాజీ, హర్ష, రమణ, సుమంత్, శంకర్ పాల్గొన్నారు.

# గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలు విడుదల చేయాలి

**- ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కోదండయ్య డిమాండ్**




**నగరి, మేజర్ న్యూస్:** సోమవారం చిత్తూరు కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా వ్యాప్తంగా పనిచేయు గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు 25 నెలలు పెండింగ్ జీతాలు ఇవ్వాలని కోరుతూ యూనియన్ జిల్లాఅధ్యక్షులు రాజేంద్రన్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు యస్. నాగరాజు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి శివారెడ్డి ఏఐటీయూసీ నగర కార్యదర్శి దాసరి చంద్ర లు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన గ్రీన్ అంబాసిడర్ కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదని వాపోయారు. కార్మికులు పంచాయతీల్లో పారిశుద్ధ పనులు చేస్తున్నప్పటికీ గ్రామస్తులకు ఆరోగ్య పరంగా కాపాడుకుంటూ పనులు చేస్తున్నప్పటికీ ప్రతి నెల ఇచ్చే 6000 వేతనాన్ని కూడా పూర్తిస్థాయిలో ప్రభుత్వం చెల్లించక పోవడం బాధాకరమన్నారు ఒక్కొక్క కార్మికుడికి 18నుంచి 25 నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయి, రాష్ట్ర ప్రభుత్వం మరియు ప్రభుత్వ అధికారులు కార్మికులకు జీతాలు ఇప్పించడంలో ప్రభుత్వం సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించడం సరైన పద్ధతి కాదన్నారు. జీతాలు ఇవ్వకపోతే ఆ కుటుంబాలు ఏం తిని బతకాలని వాళ్ళ పిల్లల్ని ఏ విధంగా చదివించుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా డిపిఓ ని పిలిచి కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలు పైన పూర్తి స్థాయిలో విచారించి వారికి త్వరలో వేతనాలు మంజూరు చేయాలని ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న వేతనాలకు సంబంధించి ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని జీతాలు పెట్టిస్తామని పెండింగ్ జీతాలను15 ఫైనాన్స్ నిధులు వచ్చిన లేక జనరల్ పండు నిధులు వచ్చిన వెంటనే మొదట కార్మికుల వేతనాలు చెల్లించి తరువాత ఇతర పంచాయతీ పనులకు వాడుకుంటామని కావున కచ్చితంగా జీతాలు చెల్లించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పట్టణ కార్యదర్శి దాసరి చంద్ర నాయకులు రమాదేవి కవిత బాలాజీ రావు లత గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజేంద్రన్ గ్రీన్ అంబాసిడర్ జిల్లా కార్యదర్శి గోవిందస్వామి, జిల్లా కోశాధికారి రమేష్, జిల్లా నాయకులు ఏసుపాదం,రవి, బాలాజీ, ఇసాక్, దేశప్ప, రవి కార్మికులు పాల్గొన్నారు.

## క్రైస్తవులను బిసిలు నమోదు కావాలి



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** సమాజంలో క్రైస్తవులకు చలామణి అవుతున్న వారు బిసి కులానికి చెందిన వారిని, అయితే క్రైస్తవుల్లో ఎస్సీలు ఎక్కువగా ఉన్నారని తమది ఎస్సీ కులమని చెబుతున్నారని హైందవ సంస్కృతి అధ్యక్షులు బాలకృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అయన సోమవారం మీడియట్ తో మాట్లాడుతూ, ఎస్సీ సామాజిక వర్గానికి చెందినవారు అత్యధికంగా క్రైస్తవులుగా మారిపోతుందని, క్రైస్తవులుగా మారిన ప్రతి ఒక్కరు తమ కులాన్ని కూడా మార్చుకోవాలని కోరారు. మతంలో క్రైస్తవ మతముగా ఉండి కులానికి వచ్చే ఉంది ఎస్సీలుగా నమోదు అవుతున్నారని ఆయన పేర్కొన్నారు. దీంతో ఎస్సీ వర్గాలకు అన్యాయం జరుగుతున్నాయని చెప్పారు. మతం మార్పిడి పై తాను మాట్లాడలేదని, క్రైస్తవులుగా మారిన ప్రతి ఒక్కరూ తమ పిల్లల చదువులు ఉద్యోగాల్లో బీసీ రిజర్వేషన్లకు తీసుకోవాలని ఆయన కోరారు.

## రైతులకు ఎరువులు సకాలంలో అందించాలి



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** రైతులకు ప్రభుత్వం వెంటనే యూరియాని అందించాలని సిపిఐ మండల కార్యదర్శి శ్రీ రాములు డిమాండ్ చేశారు.సోమవారం ఉదయం చంద్రగిరి ఎంపీడీవో కార్యాలయం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల కార్యదర్శి శ్రీ రాములు మాట్లాడుతూ ఈ మండలంలో భీమవరం,కొంగర వారి పల్లి, గంగిరెడ్డిపల్లి, శానంభట్ల, కొటాల, అయితే పల్లి, తదితర గ్రామాలలో ఎరువులు సకాలంలో అందక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులకు గురవుతున్నారు. పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి మండలం పోలి పంచాయతీ భీమవరం గ్రామం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సాంబశివయ్య మునెమ్మ దంపతులు కుమారుడు తేజ వివాహం ఈనెల 4 వ శ్రీకాళహస్తి పట్టణం సర్వారి దొర స్వామి నాయుడు సత్రంలో వివాహం జరిగింది. శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బియ్యపు మధుసూదన్ రెడ్డి స్థానికంగా లేకపోవడంతో సోమవారం శ్రీకాళహస్తి మండలం భీమవరం గ్రామానికి వెళ్లి నూతన వధూవరులు తేజ మౌనికలను ఆశీర్వదించి బహుమతి అందజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి మండల సీనియర్ నాయకుడు గురవయ్య నాయుడును మర్యాద పూర్వకంగా కలిసి తేనేటి విందు స్వీకరించారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు మండలం వైయస్సార్సీపి అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి వయ్యాల మనోహర్ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గం వాలంటీర్ వింగ్ అధ్యక్షుడు రంగినేని చెంచయ్య నాయుడు, ఇనగలూరు సర్పంచ్ చెలికం నాగరాజు రెడ్డి, శ్రీకాళహస్తి మండలం వైకాపా యువత విభాగం అధ్యక్షుడు, రెడ్డిపల్లి సర్పంచ్ వెంపల్ల సురేంద్ర యాదవ్, ఉడమలపాడు సర్పంచ్ దాసరి మనోహర్, ఎంపేడు సర్పంచ్ కొండయ్య, సట్టు నరేష్ రెడ్డి, వైఎస్సార్సీపీ ఎస్సీ విభాగం నాయకులు పోలి గుణ, నక్క పెంచలయ్య, పోలి వెంకటరత్నం, చలపతి, సాంబయ్య, బాలరాజు, జగ్గరాజుపల్లి శివకుమార్, మామిడి గుంట శ్రీనివాసులు యాదవ్, భీమవరం శివారాయల్, వాంపల్లి ఈశ్వరయ్య నాయుడు, కోటీశ్వర్ నాయుడు, బాలి పాల్గొన్నారు.

## నగరపాలక కార్యాలయంలో పీజీఆర్ఎస్‌కు 12 వినతులు..



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీ ఆర్ఎస్)కు 12 వినతులు వచ్చినట్లు కమిషనర్ నరసింహ ప్రసాద్ తెలిపారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. అర్జీలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఈ వెంకటరామి రెడ్డి, ఎంహెచ్వో డా. లోకేష్, ఎసీపీ నాగేంద్ర ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పీజీ రిజిస్ట్రేషన్లోనూ ఆన్‌లైన్ అవస్థలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** పీజీసెట్-2025 కౌన్సిలింగ్ ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభించినట్లు ఉన్నత విద్యామండలి అధికారికంగా ప్రకటించింది. అయితే గత మూడు నెలలుగా సుదీర్ఘకాలం వేచివున్న విద్యార్థులకు నిరాశేమిగిలింది. జిల్లాలోని అన్ని నెట్ సెంటర్ల వద్ద విద్యార్థులు, తల్లిదండులు ఉదయం నుంచి సాయంత్రం వరకు పడిగాపులు కాసినా వెబ్సైట్ ఓపెన్ కాకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. ఉన్నత విద్యామండలి అధికారులు వ్యవహారశైలిపై మండిపడ్డారు. ఉన్నత విద్యను నిర్వీర్యం చేసే క్రమంలోనే కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారులు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో పీజీ అడ్మిషన్లు సంబంధించి సోమవారం కనీసం 120 మంది విద్యార్థుల రిజిస్ట్రేషన్లు కాకపోవడం విశేషం.

## ఉమెన్ డెవలప్మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ మిషన్ శక్తి క్వార్టర్లీ కమిటీ సమావేశం

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** ఉమెన్ డెవలప్మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ మిషన్ శక్తి తిరుపతి జిల్లా లెవెల్ క్వార్టర్లీ కమిటీ మీటింగ్ జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ వారి అధ్యక్షతన కలెక్టరేట్ మినీ బీసీ హాల్ నందు సోమవారం నిర్వహించడం జరిగింది. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కార్యక్రమాన్ని కమిటీ మెంబెర్స్ అయిన డిజెనబుల్ వెల్ఫేర్, డిస్టిక్ మేనేజర్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆఫీసర్, సీఈఓ, డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ డెవలప్మెంట్, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సమావేశము నందు మిషన్ శక్తి యొక్క ఆబ్జెక్టివ్ డిస్కషన్ చేస్తూ గత మూడు నెలల ప్రోగ్రెస్ గురించి చర్చించడం జరిగింది. తర్వాత మూడు నెలల కాలానికి నిర్వహించవలసినటువంటి మిషన్ శక్తి స్కీం నందు నిర్వహించవలసిన కార్యక్రమాల గురించి కమిటీ సభ్యులకు మహిళా భద్రతా బాలికల రక్షణ సమర్థవంతంగా జరుగునట్లు చర్యలకు ఆదేశించడం అయినది.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని ముచ్చివో లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న ఉపాధ్యాయులకు సోమవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలకు చెందిన ఫిజిక్స్ ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం శర్మ రాష్ట్ర ఉపాధ్యాయులుగా అవార్డు అందుకోగా ఫిజికల్ డైరెక్టర్ కిషోర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కురం చిరంజీవులు ఆధ్వర్యంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మరియు గ్రామ పెద్దలు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.

## ఎంపీ మిధున్‌రెడ్డిని పరామర్శించిన బీరేంద్ర వర్మ



**సత్యవేడు మేజర్‌న్యూస్:** రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిధున్ రెడ్డిని హైదరాబాద్ లోని ఆయన ప్రాంతీయ కార్యాలయంలో సోమవారం వైయస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి, సూళ్లూరుపేట, గూడూరు నియోజకవర్గాల పార్లమెంటు కార్యదర్శి బీరేంద్రవర్మ మర్యాదపూర్వకంగా కలిశారు, అనంతరం యోగక్షేమాలని అడిగి తెలుసుకుని పరామర్శించారు, తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు అదేవిధంగా వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నీ సైతం వర్మ మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు.

### రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘ అధ్యక్ష కార్యదర్శులుగా

# రత్నారెడ్డి, గురుమూర్తి ఏకగ్రీవ ఎన్నిక



**పలమనేరు మేజర్ న్యూస్** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం సమావేశం సోమవారం ఉదయం 10 గంటలకు ఆ సంఘ భవనంలో అధ్యక్షులు రత్నారెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రస్తుత కార్యవర్గ పదవి కాలం ముగిస్తుండడంతో మరో కొత్త బాడీ కాలం మూడు సంవత్సరాలు ఉంటుంద న్నారు. ఈ సమావేశానికి జిల్లా సంఘం అధ్యక్షు లు నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఆయనతోపాటు రాష్ట్ర ఉపాధ్యక్షు లు ఆత్మ నంద నాయుడు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దశరథ నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణమ నాయుడు, హాజరైనారు. ఇందులో తాలూకా యూనిట్ నూతన కార్యవర్గం జిల్లా అధ్యక్షులు నాగరాజు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవ డం జరిగింద న్నారు. ఇందులో నూతన కార్యవర్గం అధ్యక్షులు రత్నారెడ్డి, కార్యదర్శి గురుమూర్తి, సహ అధ్యక్షులుగా నాగభూషణం, ట్రెజరర్ దవనముని, ఉపాధ్యక్షులు సిద్ధ మనోహర్, విజయ్ కుమార్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, గోవిందరాజులు శెట్టి, పొన్నముడి, జాయింట్ సెక్రటరీగా పాపయ్య, పుష్పాల వెంకటేశ్వర్లు, శ్యామరాజు, మురళీధర పిళ్ళై, వేణుగోపాల్, ఈసీ మెంబర్లుగా విజయ్ కుమార్, పీటర్ త్యాగరాజులు, భాస్కర్,కస్తూరి, సత్యనారాయణ, వెంకటరమణ, సుబ్రహ్మణ్యం, శేఖర్, జగన్నా థం, శ్రీనివాసులు వీరందరిని ఎన్నుకోవడం జరిగింది. నూతన కార్యవర్గ సభ్యులు అందరూ జిల్లా అధ్యక్షులకు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే సంఘం బలంగా ఐక్యంగా ఉంటే ప్రభుత్వం దగ్గర మన పనులు చేసుకోగలమని తెలిపారు. గతంలో ఈ ప్రభుత్వం అందించిన 70-75 సంవత్సరాల వారికి10 శాతం-15 శాతం అడిషనల్ క్వాంటం పునరుద్ధరించాలని రాష్ట్ర సంఘం తరపున ప్రభుత్వానికి తెలియజేశామన్నారు. గతంలో నెలకొన్న బకాయిల చెల్లింపు 12వ పి ఆర్ సి, ఐ ఆర్, కోసం పోరాటానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నల్లారెడ్డి, సుబ్బరాజ శెట్టి, సూర్యనారాయణ, పాండురంగయ్య, దొరస్వామి, రాజన్న, కన్నయ్య, పురుషోత్తం, వెంకటరమణ, లక్ష్మమ్మ, ప్రభాకర్ రావు, ఎల్లప్ప, రవి వర్మ రెడ్డి, కృష్ణమ్మ పాల్గొన్నారు.

## యూరియాను పంపిణీ చేసిన ఎమ్మార్వో



**ఎస్ఆర్ పురం, మేజర్ న్యూస్:** ఎస్ఆర్ పురం మండలం పిల్లారి కుప్పం రైతు భరోసా కేంద్రంలో మండల తాసిల్దార్ లోకనాథ పిళ్లై రైతులకు యూరియాను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి 42.75 మెట్రిక్ టన్నుల యూరియా పిల్లారి కుప్పం తయ్యూరు, పద్మాపురం శెట్టివనత్తం నందు అందుబాటులో ఉందని తెలిపారు దీనికి ప్రతి రైతు పట్టాదారు పాసుపుస్తకంతో పాటు ఆధార్ కార్డు తీసుకుని క్యూ పద్ధతిలో పాటించి యూరియాను తీసుకోవాలని తెలిపారు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని రైతు భరోసా కేంద్ర సిబ్బందికి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో చిన్నారి మృతి

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదంలో చిన్నారి మృతి చెందిన సంఘటన ఎస్ఆర్ పురం మండలంలోని చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారి మంగుంట గ్రామం వద్ద చోటు చేసుకున్నది. స్థానికుల కథనం మేరకు మండలంలోని పెద్దతయ్యూరు గ్రామానికి చెందిన ఖాదర్ బాషా పెద్ద కుమారుడు వశ్రీం (4) 49 కొత్తపల్లిమిట్ట నుంచి తన తండ్రితో కలిసి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంలో వస్తుండగా అదుపుతప్పి వశ్రీం (4)రోడ్డుపై పడడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. ఖాదర్ బాషా కు స్వల్ప గాయాలు అయింది. సమాచారం అందుకున్న పోలీ సులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. చిన్నారి వశ్రీం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుమన్ తెలిపారు.

# సంపూర్ణ అక్షరాస్యతతోనే రాష్ట్ర అభివృద్ధి



**తిరుపతి బ్యూరో మేజర్ న్యూస్ :** 59వ అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం పురస్కరించుకొని మండల సమైక్య చంద్రగిరి మండలం నందు సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో నోడల్.. మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అక్షరాస్యత ప్రాముఖ్యత గురించి వివరించడమైనది. అలాగే నిరక్షరాస్యత నిర్మూలనకు అక్షర ఆంధ్ర కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమం ద్వారా జిల్లాలో 88,678 మందిని నిరక్షరాసులను గుర్తించి వారిని అక్షరాస్యులుగా చేసే కార్యక్రమం ప్రారంభమైందన్నారు.ఏ పి ఎం చిన్న గంగయ్య మాట్లాడుతూ అక్షరాస్యత కార్యక్రమాలు పొదుపు సంఘాలకు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్యాశాఖ పర్యవేక్షకులు థామస్ అబ్రహం, సుజాత మరియు గ్రామ మహిళలు పాల్గొనడం అయినది.

# రికార్డు వివరాలను ఎన్.బి.కె యాప్లో నమోదు చేయాలి

### సంఘమిత్ర సమావేశంలో వెలుగు ఏపీఎం డాక్టర్ దాంగే యాదవ్



**సత్యవేడు మేజర్ న్యూస్:** స్వయం సహాయక సంఘాల ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన రికార్డు వివరాలను ఎంబికె-2.0 యాప్లో నమోదు చేయాలని తిరుపతి జిల్లా సత్యవేడు గ్రామీణ అభివృద్ధి సంస్థ( వెలుగు) ఏపిఎం డాక్టర్ దాంగే యాదవ్ కోరారు.సోమవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో ఎంబికె యాప్పై జరిగిన సంఘమిత్ర సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథులుగా ఎంపీడీవో త్రివిక్రమరావు,స్టేట్ బ్యాంక్ మేనేజర్ సూర్య ప్రకాష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వెలుగు ఏపిఎం డాక్టర్ దాంగే యాదవ్ మాట్లాడుతూ సంఘ సభ్యుల నిర్వహణకు సంబంధించిన పుస్తకాల వివరాలన్నీ ఎంబికే యాప్లో అప్డేట్ చేసే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.సీడ్ క్యాపిటల్లో భాగంగా చిరు వ్యాపారస్తులకు శ్రీనిధి ద్వారా 40 వేల రూపాయలు రుణాన్ని మంజూరు చేస్తామన్నారు.సభ్యులు ఇది చెల్లిస్తే హయర్ ఆర్డర్ ఎంటర్ప్రెనూర్ ద్వారా 75 వేల రూపాయలు రుణం మంజూరు చేస్తామని ఆయన వివరించారు. సంఘ సభ్యులు ప్రతి ఒకరు వారి ఇంటి పెరటిలో కూరగాయలు, ఆకుకూరలు సాగు చేసుకుని కిచెన్ గార్డెన్ అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఇందుకు అవసరమైన విత్తనాలను గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా అందిస్తామన్నారు.స్టేట్ బ్యాంక్ మేనేజర్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ రుణం మంజూరు సంబంధించి అర్హుల జాబితాను సమర్పించాలని ఆయన సంఘ మిత్రలను కోరారు.ఈ సమావేశానికి వెలుగు కోఆర్డినేటర్లు శివకుమార్,మధుసూదన్, పురుషోత్తం, పుల్లయ్య, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు కోటీశ్వరి, అకౌంటెంట్ కాంచన, పలువురు సంఘమిత్రలు పాల్గొన్నారు.

# నిరుపేదలను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి సహాయనిధి



**సత్యవేడు మేజర్ న్యూస్:** ప్రాణాంతక వ్యాధులు దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న నిరుపేదలను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థికంగా ఆదుకుంటున్నట్లు తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ టిడిపి కార్యక్రమాల సమన్వయకర్త శంకర్ రెడ్డి చెప్పారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో టిడిపి మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో బాధిత వర్గాలకు రెండు లక్షల రూపాయలకు సంబంధించిన సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమం కోసం పెద్ద పేట వేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్న నిరుపేదలను ఆదుకోవాలన్న ఉద్దేశంతో సీఎం సహాయనిధి ద్వారా కొంతమేర ఆర్థిక సాయం అందిస్తున్న విషయాన్ని గుర్తు చేస్తారు. ముఖ్యంగా సమాజంలోని బడుగు బలహీన వర్గాలు, తెల్లకార్డుదారులు, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారు ఈ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు అర్హులు అన్నారు. అయితే కొన్ని జబ్బులకు సంబంధించి ప్రైవేటు హాస్పిటల్ కు వెళ్లి చికిత్స చేయించుకునే స్తోమత అందరికీ ఉండకపోవచ్చు నన్నారు. అయితే వారికి మెరుగైన మెరుగైన వైద్య సహాయం తప్పనిసరి అయినందువల్ల సీఎం సహాయనిధి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోవిందస్వామి, మురళి( చికెన్‌చిన్న), సర్పంచులు రవి రెడ్డి, రూబెన్, గోవిందస్వామి, జడేరిబాబు, సురేంద్ర రెడ్డి, చిట్టి రెడ్డి, అమాస్ రెడ్డి, ధనశేఖర్, షణ్ముగం, జనసేన నాయకుడు బాలమురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ ఎమ్మెల్యేలను కలసిన మిద్దింటి కిషోర్

**చౌడపల్లి రూరల్ మేజర్ న్యూస్:** రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి లను వైకాపా రాష్ట్ర నాయకుడు మిద్దింటి కిషోర్ ఆయనతోపాటు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డిలు కలిశారు. ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఇటీవల బెయిల్ పై రావడంతో ఆయన్ను కలిసి అనంతరం మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో ఇటీవల పుంగనూరు నియోజకవర్గంలో జరిగిన పలు కార్యక్రమాలపై చర్చించారు. ఈ మేరకు వారిద్దరికీ పుష్పగుచాలు ఇచ్చి సత్కరించారు. పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**పలమనేరు మేజర్ న్యూస్** గంగవరం మండలంలోని జడ్పీహెచ్ఎస్ మమడుగు పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గణపతి నాయుడు మాట్లాడుతూ.... విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే అని కొనియాడారు. రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు, హిందీ పండితులు ఎస్. హైదర్ బాషా మాట్లాడుతూ.... విద్యార్థులు ఎల్లప్పుడూ ఎక్కువ వినాలి, తక్కువగా మాట్లాడాలి. ఈ ప్రక్రియ ద్వారా అధిక విజ్ఞానాన్ని అర్జించే అవకాశం ఉందని ఉపాధ్యాయుల మార్గదర్శకాలు అందుకొని బంగారు భవిష్యత్ పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుణ శేఖర్ రెడ్డి, దూర్వసులు, బాలసుబ్రమణ్యం, హరినారాయణ, నాగరాజ శర్మ, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## రాయల్ పీపుల్స్ ఫ్రంట్ పట్టణ అధ్యక్షుడిగా విజయ్ కుమార్

**పుంగనూరు మేజర్ న్యూస్:** రాయల్ పీపుల్ ఫ్రంట్ అధ్యక్షులు రెడ్డి శేఖర్ రాయల్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రాయల్ సోమవారం పట్టణ అధ్యక్షులుగా సిరి వేలు విజయ్ కుమార్ ని నియమించినట్లు నియామక పత్రాన్ని అందించారు . ఈ కార్యక్రమంలో నానబల మణి, నానబల కుమార్, రాఘవ రాయల్, మనోహర్, పగడాల కిషోర్, మంజునాథ్, గంగాధర్, కుమార్, ఆనంద్, సిరివేలు రెడ్డి ప్రసాద్ పాల్గొన్నారు.





## బాలికలు చట్టాలపై అవగాహన
# కలిగి ఉండాలి..సిడిపిఓ

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కార్వేటినగరం ప్రాజెక్టు సిడిపిఓ శోభారాణి తెలిపారు ఎస్ఆర్ పురం మండలం లోని ఎస్ఆర్ పురం జిల్లా పరిషత్ పాఠశాలలో సంకల్ప ప్రోగ్రాంలో భాగంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు పౌష్టికాహారం తీసుకోవడం వలన కలిగే ప్రయోజ నాలు లింగ సమానత్వం, పునరుత్పత్తి ,మహిళ భద్రత, ఫోక్స్ చట్టం పైన బాలికలు ఏ విధంగా ఉండాలో వారికి అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజా రమణి స్కూల్ టీచర్స్ రాజశ్రీ ,రేణుక, దేవి ,రజనీకుమారి అంగన్వాడి కార్యకర్తలు స్కూలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై వినతి పత్రం
## సమర్పించనున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి

**పుంగునూరు మేజర్ న్యూస్:** పుంగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంగళవారం ఉదయం 10:30 నిమిషాలకు పలమనేర్ ఆర్ డి ఓ కార్యాలయం నందు రైతుల సమస్యలపై వినతి పత్రం సమర్పించనున్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల వైయస్ఆర్ సీపీ నాయకులు ,కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో రైతులు హాజరుకావాలని పార్టీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు.



# ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం

**పలమనేరు మేజర్ న్యూస్**

జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా గురుపూజోత్సవ సందర్భంగా ఎంపికై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి, చిత్తూరు, పూతలపట్టు ఏంఎల్ఏ లు గురజాల జగన్ మోహన్, మురళీ మోహన్ తదితర ముఖ్యుల సమక్షంలో అవార్డు జ్ఞాపిక ప్రశంసా పత్రం అందుకొన్న ఉపాద్యాయురాలు రమను పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించి సత్కరించారు. వివరాల్లోకి వెళితే....గంగవరం మండలం జి ఎల్ ఎస్ ఫారం జడ్పీ హై స్కూల్ లో గణిత ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ ఇటీవల జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా గుర్తింపు పొందిన ఆర్.రమను సోమవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయశేఖర్ ఆద్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించి ఉపాద్యాయురాలు విద్యార్థులకు అందిస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపాద్యాయులు పట్టాభి, సురేష్, సంగీత, సిద్ధమ్మ, సుగుణమ్మ, లక్ష్మీ, కళావతి, ప్రమీల, మోక్ష తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత పోరు పోస్టర్ ఆవిష్కరణ



**తొట్టంబేడు మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల ఎరువుల కోతలపై 9వ తేదీన అన్నదాత పోరు కార్యక్రమం జరగనున్నది. ఈ కార్యక్రమం భాగంగా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, సూచనల మేరకు ఉమ్మడి జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, తొట్టంబేడు మండలం వైయస్సార్ పార్టీ అధ్యక్షులు కోగిల సుబ్రమణ్యం అన్నదాత ఫోరు పోస్టర్ను నాయకులు ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో గంగాధరం, పెరుమాళ్ రెడ్డి మునిరాజ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, మురళీమోహన్ రెడ్డి, కొప్పల మురళి, ఆనంద్ కన్నలి సుబ్రహ్మణ్యం, వెంకటయ్య, మంగపతి, పూర్ణ, శివ, విజయ్ సుబ్రహ్మణ్యం, జి.ఢిల్లీ బాబు వెంకటయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## టి.డి.పి క్లస్టర్ కోఇంచార్జ్ జన్మదిన వేడుకల్లో మాధవరెడ్డి



**పుంగనూరు మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ పుంగనూరు మండల క్లస్టర్ కో ఇంచార్జ్ జన్మదిన వేడుకలు పట్టణ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోమండల టిడిపి అధ్యక్షులు మాధవరెడ్డి పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కృప కటాక్షాలు ఎల్లవేళలా హరికి ఉండాలని, మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన చిత్తూరు జిల్లా పోగ్రామ్స్ కమిటీ సభ్యులు చైతన్య రాయల్, ఏ ఎం సి వైస్ చైర్మన్ రమణ, క్లస్టర్ కో ఇంచార్జి మణి, జనసేన పుంగనూరు పట్టణ ఉపాధ్యక్షుడు నందు, బసవరాజ స్కూల్ చైర్మన్ వెంకట రమణ, జనసేన కార్యదర్శి వేణు రాయల్, నాయకులు మహేంద్ర, రాజు, కిరణ్ రెడ్డి, రాజా స్వామి, నాగ భూషణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర 2047 అభివృద్ధి లక్ష్యాన్నికి అనుగుణంగా

# 20 సూత్రాల కార్యక్రమాలను నిర్వహించాలి

### 20 సూత్రాల అమలు కార్యక్రమ చైర్మన్ లంకా దినకర్



**తిరుపతి, మేజర్‌న్యూస్:** స్వర్ణాంధ్ర 2047 అభివృద్ధి లక్ష్యాన్నికి కనుగుణంగా 20 సూత్రాల కార్యక్రమాలను జిల్లాలో పటిష్టంగా నిర్వహించాలని 20 సూత్రాల అమలు కార్యక్రమ చైర్మన్ లంకా దినకర్ తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు 20 సూత్రాల కార్యక్రమాల అమలుపై ఇరవై సూత్రాల కార్యక్రమాల చైర్మన్ లంకా దినకర్ జిల్లాలో అమలవుతున్న జలజీవన్ మిషన్, అమృత 1.0 విద్యా, వైద్య, ఉపాధిహామీ శాఖలకు సంబంధించి పథకాల అమలపై జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, మున్సిపల్ కమిషనర్ మౌర్య, డిఆర్‌ఓ నరసింహులు, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్‌తో కలసి సమీక్ష నిర్వహించారు. 20 సూత్రాల అమలు కార్యక్రమ చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ జలజీవన్, మున్సిపల్ కార్పోరేషన్ సంబందించిన అంశాలను నేడు సమీక్షించుకోవడం జరుగుతోందన్నారు. విద్య, వైద్యం, పి.ఎం కిసాన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, వ్యవసాయం, ఉపాధి హామీ అంశాలపై అమలుపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఉపాధి మెటీరియల్ కంపోనెంట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్వర్ణాంధ్ర – 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అత్యున్నత స్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాంన్నారు. మొదటి సమావేశానికి నేడు జరుగుతున్న సమావేశానికి పోల్చు కుంటే ముఖ్యమంత్రి సంకల్పించిన మేరకు నేడు ప్రగతి పథంలో నడుస్తోందని 10లక్షల కోట్ల వరకు పెట్టుబడులను సాధించామన్నారు. సూపర్ సిక్స్ హామీలలో భాగంగా 20లక్షల ఉద్యోగాల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. పరిపాలనను గాడిలో పెడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని రాష్ట్ర ముఖ్యమంత్రి మెరుగు పరుస్తూ ఇచ్చిన హామీలను నేరవేరుస్తున్నారని అన్నారు. అందరి అధికారుల సహకారంతో ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు అందించడంతో ప్రభుత్వంపై నేడు మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యం వికాసిత భారత్ 2047 – ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్ష స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంతో మనం పని చేద్దామని తెలిపారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడిన 15 నెలలోనే 2019 – 24 మధ్య నాటి ప్రభుత్వంలో జరిగిన ఆర్థిక విధ్వంసం సవాళ్లను అధిగమించి వ్యవస్థల నిర్వీర్యం ఆనవాళ్లను చెరిపివేస్తూ కేంద్రంలోని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం " సూపర్ సిక్స్ హామిని సూపర్ డూపర్ హిట్ " చేసిందన్నారు. తిరుపతి పార్లమెంట్ పరిధిలో విద్య వైద్య రంగాలలో మెరుగైన ఫలితాలతో జిల్లాలో నాణ్యమైన మానవ వనరుల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. 11 జనవరి 2025న తిరుపతి కలెక్టరేట్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జరిగే వివిధ పథకాలు, ప్రాజెక్టులు అమలు పైన అధికారులతో జరిగిన సమీక్షకు కొనసాగింపుగా నేటి సమీక్షలో విద్య రంగంలో కేంద్ర ప్రభుత్వం సహకారంతో సమగ్ర శిక్ష అభియాన్, పీఎం శ్రీబడుల మౌలిక సదుపాయాల అభివృద్ధి, పీఎం పోషణ్ ద్వారా పిల్లలకు పౌష్టిక ఆహారం అందించడం వంటి కేంద్ర ప్రాయోజిత పథకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న " తల్లికి వందనం, ఎన్టీఆర్ వైద్య సేవ–ఆయుష్మాన్ భారత్, 102, 104, 108 సేవలు, నేషనల్‌హెల్త్ మిషన్ ద్వారా అమలు చేస్తున్న పథకాలు సేవలుపైన సమీక్ష, జల్ జీవన్ మిషన్, అమృత్ 1.0, 2.0 అమలు, గతంలో మున్సిపల్ కార్పొరేషన్ వారు చేపట్టవలసిన కార్యక్రమాల తదితర అంశాల పైన జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో పునః సమీక్ష చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 2 ప్రభుత్వ 1 మెడికల్ కాలేజీలు ఉన్నాయని, జిల్లాలో 2సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లు, 1 గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, 2 ఏరియా హాస్పిటల్లు, 60 పిహెచ్సీలు, 439 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, 1 ఈఎస్ఐ హాస్పిటల్ మరియు 6 డిస్పెన్సరీలు, 26 అర్బన్ పిహెచ్సీలు, 20 ఆయుష్ కేంద్రాలు ఉన్నాయని, వీటిలో అవసరమైన డాక్టర్ల కొరత, డయాగ్నస్టిక్ పరికరాల కొరత, మందుల కొరత లేకుండా సకాలంలో వైద్య సేవలు అందించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం పైన దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసామని తెలిపారు. జల్ జీవన్ మిషన్ లో భాగంగా గత 5 సంవత్సరాలు జల్ జీవన్ మిషన్ దీర్ఘకాలిక నీటి వనరుల లభ్యత లేకుండా గత ప్రభుత్వంలో పనులు చేయడం వల్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్దేశించిన లక్ష్యాలు జిల్లా చేరుకోలేక పోయిందని, మొక్కుబడిగా కాకుండా అధికారులు సరైన సమాచారంతో రావాలని గత సమీక్షలో ఆదేశించడం జరిగిందని, ఇప్పటికీ ఆ సమాచారం అందించడంలో కొంత నిర్లక్ష్యం, అస్పష్టత ఉందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతి గ్రామంలోని ప్రతి కుటుంబానికి దీర్ఘకాలిక నీటి వనరులతో కుళాయి ద్వార సురక్షిత త్రాగు నీరు ఇచ్చే లక్ష్యంతో సవరించిన డీపీఆర్ తో జల్ జీవన్ మిషన్ అమలు చేయడానికి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. 2024 ముందు ఆర్థిక అరాచక విధ్వంస పాలన, వ్యవస్థల నిర్వీర్యం నుండి కాపాడి కేవలం 15 నెలల సమయంలో సూపర్ సిక్స్ లో నాలుగు అంశాలను 100% అమలు చేసి, 10 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షణ ద్వారా యువతకు లక్షల ఉద్యోగాలకు బాటలు వేయడం మహా శక్తి అమలుకు ప్రణాళికలు సిద్ధం చేసే దిశగా కూటమి ప్రభుత్వం పాలన సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ చైర్మన్ హరి, డి.ఆర్.ఓ. నరసింహులు, డిఎంహెచ్ ఓ బాలకృష్ణ నాయక్, జడ్పి సి.ఈ.ఓ., సి.పి.ఓ వెంకటేశ్వరులు, మునిసిపల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 30 వినతులు



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండల పరిషత్ కార్యాలయంలో కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్‌మర్మత్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 30 వినతులు అందాయి. పలువురు తమ సమస్యలు వెల్లడిస్తూ, వినతిపత్రాలను కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్ కు అందజేశారు. ఆయా వినతుల పరిష్కారానికై సంబంధిత విభాగాల అధికారులకు ఆయన ఆదేశించారు. రెవిన్యూకు–12, సర్వే సెటిల్మెంట్‌లు–6, పంచాయతీరాజ్–6, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్–2, సొసైటీ ఫర్ ఎలిమెంటేటిషన్ ఆఫ్ రూరల్ పావర్టీ–1, పోలీస్–1, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్–1, ఏపీ స్టేట్ హౌసింగ్‌కార్పొరేషన్–1 వినతులు వచ్చాయి. ప్రజల నుంచి వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అయ్యే దిశగా కృషి చేస్తామన్నారు.



# కోర్టులో కేసు నడుస్తున్న సర్వే నెంబర్‌కు వన్ బి ఇచ్చారు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:**

కోర్టులో కేసు నడుస్తున్న సర్వే నెంబర్ పై చిత్తూరు రూరల్ తాసిల్దార్ వన్ బి ఇచ్చారని చిత్తూరు రూరల్ మండలం వరదరాజులుపల్లి గ్రామానికి చెందిన దేవరాజులు నాయుడు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. దేవరాజునాయుడు మీడియాతో మాట్లాడుతూ తనకు చిత్తూరు రూరల్ మండలం, వరదరాజులుపల్లి గ్రామం, బండపల్లి రెవెన్యూ దాఖల సర్వే నెంబర్ 158/1లో తమకు గల ఒక ఎకరా 41 సెంట్లు భూమిని తన తండ్రి శ్రీనివాసులునాయుడు 1998వ సంవత్సరం అక్టోబర్ 15వ తేదీన మైనర్‌గా ఉన్న తనపై దాన సెటిల్మెంట్ ద్వారా రిజిస్టర్ చేశారని తెలిపారు. కాగా అదే గ్రామానికి చెందిన బాలకృష్ణనాయుడు తమ భూమిని కొనుగోలు చేసినట్లు తప్పుడు పత్రాలు సృష్టించి భూమిని కాచేయాలని ప్రయత్నించడంతో తాము కోర్టును ఆశ్రయించి సంబంధిత సర్వే నెంబర్లను ఆన్‌లైన్‌లో పెట్టరాదని, తమకు బాలకృష్ణనాయుడు కుమారులైన చంద్రశేఖర్ నాయుడు, నాగభూషణం నాయుడుపై కోర్టులో తాము దావా వేసి కేసు నడుపుతున్నామని సంబం ధిత తాసిల్దారుకు కోర్టు నుంచి నోటీసులు పంపినప్పటికీ తమ సర్వే నెంబరు ను వారిపై వన్ బి ఇచ్చారని సంబంధిత తహసీల్దార్‌పై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు.

